RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 281 పేజీలు : 8 వెల: రూ : 2 గురువారం, 29 - ఫిబ్రవరి 2024

# రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం



వరుస నోటిఫికేషన్లతో నిరుద్యోగుల్లో కొత్త ఆశలు నింపుతోంది. ఇప్పటికే పలు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ తాజాగా, మరో భారీ నోటిఫికేషన్ విడుదలకు కసరత్తు ముమ్మరం చేసింది. అయితే, గతేడాది సెప్టెంబర్ 6 న 5,089 పోస్టుల భర్తీకి డి.ఎస్.సీ నోటిఫికేషన్ ఇచ్చింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. అయితే,నాటి నోటిఫికేషన్ రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం ప్రకటించింది.తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు దిశగా వేగంగా చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే ఇప్పటికే పలు ఉద్యోగాల నోటిఫికేషన్లకు తెరలేపింది. వరుస నోటిఫికేషన్లతో నిరుద్యోగుల్లో కొత్త ఆశలు నింపుతోంది. ఇప్పటికే పలు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ తాజాగా, మరో భారీ నోటిఫికేషన్ విడుదలకు కసరత్తు ముమ్మరం చేసింది. త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసేందుకు రెడీ అవుతోంది. ఇందులో భాగంగానే గతేడాది బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన డి.ఎస్.సీ నోటిఫికేషన్‌ను రద్దు చేసింది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం. కొత్తగా త్వరలో మరిన్ని పోస్టుల తో టీచర్ ఖాళీల భర్తీకి డి.ఎస్.సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు ప్రకటించింది.గతేడాది సెప్టెంబర్ 6 న 5,089 పోస్టుల భర్తీకి డి.ఎస్.సీ నోటిఫికేషన్ ఇచ్చింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. అయితే,నాటి నోటిఫికేషన్ రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం ప్రకటించింది. మరిన్ని ఉపాధ్యాయ ఖాళీల ను కలిపి తాజాగా అతి త్వరలో నోటిఫికేషన్ ఇస్తామని విద్యా శాఖ వెల్లడించింది. దాదాపు 11 వేల టీచర్ పోస్టులతో కొత్త నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది. ఇప్పటికే అప్లై చేసుకున్న వాళ్ళు మళ్లీ అప్లై చేసే పనిలేదని విద్యా శాఖ స్పష్టం చేసింది.


## జారకాండ్ ఘోర రైలు ప్రమాదం...

### 12 మంది దుర్మరణం



రాంచీ : జారకాండ్ లో బుధవారం రాత్రి ఘోర రైలు ప్రమాదం జరిగింది. అసన్‌సోల్ డివిజన్ జంతారా ప్రాంతంలోని ఖల్‌జరియా రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన ప్రమాదంలో 12 మంది దుర్మరణం చెందారు. రైల్వే ట్రాక్ దాటుతున్న వ్యక్తులను బెంగళూరు – భాగల్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు, స్థానికులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను అంబులెన్స్‌ల్లో సమీప ఆస్పత్రులకు తరలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు.

## మారిన సూర్యకిరణాల యాంగిల్.. స్లిమ్‌లోని బ్యాటరీ మళ్లీ చార్జ్



'సూర్యుడు ఉదయించే భూమి'గా జపాన్‌కు పేరుంది. ఇప్పుడు ఆ సూర్యుడే చంద్రుడిపైనా ఆ దేశానికి సహకరించాడు. నిద్రావస్థలోకి వెళ్లిపోయి.. ఇక పనిచేస్తుందో లేదో తెలియని స్థితిలో ఉన్న మూన్ ల్యాండర్ 'స్లిమ్'పై తన కిరణాలను ప్రసరింపచేసి దాన్ని మేల్కొలిపాడు. దీంతో ఇటీవల చంద్రుడిపైకి పంపిన తమ 'స్లిమ్' జాబిల్లిపై రెండు వారాలపాటు కఠినమైన చంద్రరాత్రిని తట్టుకుని తిరిగి ప్రాణం పోసుకుందని జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ జాక్సా తెలిపింది. ఆదివారం రాత్రి స్లిమ్‌కు తాము ఒక కమాండ్‌ను పంపితే దానికి స్పందన వచ్చిందని సోమవారం ఎక్స్ వేదికగా వెల్లడించింది. గత నెల 19న చంద్రుడిపై దిగే క్రమంలో సాంకేతిక సమస్యల వల్ల స్లిమ్ యాంగిల్ మారింది. దీంతో దానిలోని సోలార్ ప్యానెల్స్ సూర్యకిరణాలను అందుకోలేకపోయాయి. ఆ తర్వాత సూర్యుడి కోణం మారడంతో రెండు రోజులపాటు జీవం పోసుకున్న స్లిమ్ తన హై-స్పైక్ కెమెరాను ఉపయోగించి కొన్ని ఫొటోలు తీసి భూమికి పంపింది.




## హైలైట్స్

### మార్చి 4న తెలంగాణకు మోడీ ప్రధానమంత్రి రాక.



సంగారెడ్డి **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :తెలంగాణకు ప్రధానమంత్రి మోడీ మార్చి 4న రానున్నారు. ఆదిలాబాద్, సంగారెడ్డిలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. కాగా మార్చి 4న తెలంగాణలో జరగవలసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పర్యటన రద్దయింది. అందుకు మోడీ వస్తున్నట్టు పార్టీ వర్గాలు తెలిపారు.

### ఏఎస్ పేటలో ఘనంగా టైలర్స్ డే



ఏఎస్పేట ( **వాస్తవ తెలంగాణ** ప్రతినిధి హరికృష్ణ) :ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా మండల కేంద్రమైన ఏఎస్ పేటలో టైలర్ లు టైలర్స్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు.. ముందుగా దర్గా మెయిన్ గేటు నుండి ర్యాలీగా టైలర్ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ నగర్ ఖానా వద్దకు చేరుకొని అక్కడ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రపంచానికి నాగరికత నేర్పించిన వ్యక్తులు టైలర్ లని ఈరోజు వ్యక్తి అందాన్ని నిర్దేశించే విధంగా టైలర్ లు కుట్టే దుస్తులలో ఉందని కానీ ప్రస్తుతం మోడ్రన్ దుస్తుల మోజులో పడి టైలర్ వృత్తి కష్టంగా మారిందని ప్రతి ఒక్కరు టైలర్స్ కు ఉపయోగపడే విధంగా దుస్తులను కుట్టించుకోవాలని సూచించారు.. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో టైలర్లు షేక్ జంషీద్, షేక్ బాబు, నయీమ్, అలీమ్, ఇందాద్,మురళి, ఎస్దాని భాష, ఖాజా రహమతుల్లా భారీగా టైలర్లు హాజరయ్యారు

### గడపగడపకు నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం.



ఎం పి పి తూమాటి

చేజర్ల (**వాస్తవ తెలంగాణ** ప్రతినిధి) :మండల కేంద్రమైన చేజర్లలో బుధవారం గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా సచివాలయానికి కేటాయించిన నిధులతో సిసి రోడ్ నిర్మాణ పనులను చేపట్టారు. ఈ పనులను బుధవారం సాయంత్రం చేజర్ల లోని గుంత బజార్ నందు ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ నిధులతో గ్రామంలో మిగిలిపోయిన సిసి రోడ్లు మరియు సైడ్ కాలువలు నిర్మాణం చేపట్టనున్నట్లు ఎంపీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ ఉడుత పుల్లయ్య యాదవ్, వైఎస్ఆర్సిపి నాయకులు దామోదర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ బషీర్, వార్డ్ మెంబర్స్ రజాక్ ,పెంచల స్వామి, వీరస్వామి, తదితరులు ఉన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా అల్ ఇల్మ్ పబ్లిక్ స్కూల్ అడ్డగుంటపల్లిలో పాఠశాల విద్యార్థులు గొప్ప సైన్స్ ప్రదర్శన.

రామగుండం,**వాస్తవ తెలంగాణ** న్యూస్,పెద్దపల్లి జిల్లా,బుధవారం రోజు ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా అల్ ఇల్మ్ పబ్లిక్ స్కూల్ అడ్డగుంటపల్లిలో కరస్పాండెంట్ మౌలానా అబ్దుల్ రెహమాన్ షాకీర్ అధ్యక్షతలో పాఠశాల విద్యార్థులు గొప్ప సైన్స్ ప్రదర్శనను ఏర్పాటు చేశారు దీనికి ముఖ్య అతిథులుగా ఏ సమ్మారావు రామగుండం ట్రస్మా అధ్యక్షులు మరియు కే రవీందర్ రెడ్డి జిల్లా ట్రస్మా అధ్యక్షులు పెద్దపల్లి .మరియు గౌరవ అధ్యక్షులు పి.అంజా రెడ్డి మరియు కే శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రామగుండం .సిహెచ్ తిరుపతి రెడ్డి ట్రస్మా ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి ,డి నాగరాజు కోశాధికారి ట్రస్మా ,జ్యోతి మేడం శ్రీరామ విద్యాలయం, ఎల్ రవి జాయింట్ సెక్రెటరీ ట్రస్మా ,సునీత మేడం ఎగ్జిక్యూటివ్ మెంబర్ ట్రస్మా, మమతా రెడ్డి ఎగ్జిక్యూటివ్ మెంబర్ ట్రస్మా అబ్దుల్ సత్తార్ సాహెబ్ ముస్తఫా జమాతే ఇస్లామి హింద్ సాహెబ్, అహ్మద్ మొయినుద్దీన్ ఫసియుద్దీన్ 44వ డివిజన్



కార్పొరేటర్ ముస్తఫా ప్రదర్శన సందర్శించి విద్యార్థులను అభినందించారు.

## పద్నాలుగవ డివిజన్ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కందుల సతీష్ ఆధ్వర్యంలో గౌతమ్ నగర్ సబ్ స్టేషన్ ఏఈ కి వినతి పత్రం అందచేశారు

రామగుండం,**వాస్తవ తెలంగాణ** న్యూస్,పెద్దపల్లి జిల్లా,నిరంతర కరెంటు అంతరాయం అవుతున్నందున సంబంధించిన గౌతమ్ నగర్ సబ్ స్టేషన్ ఏఈ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్ నుండి ఈ ప్రాంతం అయినా లక్ష్మి పురం ఎలకలపల్లి గేట్ వీర్లపల్లికి ఈ సబ్ స్టేషన్ నుండి పవర్ సప్లై ఇవ్వాలని కోరడం జరిగింది రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ మరియు పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎల్కలపల్లి గేట్ ప్రాంతంలోని విద్యుత్ సమస్యలు పరిష్కరించుట గురించి,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ మరియు పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎల్కలపల్లి గేట్ ప్రాంతాల్లో చాలా కాలంగా విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విరిగి పోల్లు,లూప్లైన్లు మరియు విద్యుత్ పోల్స్ విస్తరణ జరుగడం లేదు. లక్ష్మీపురం మూలమలుపులో పులి చంద్రయ్య ఇంటి ముందు విద్యుత్ పోల్ ప్రమాదకరంగా ఉండడంతో దానికి సపోర్టుల్ వేశారు. ప్రస్తుతం అది కూడా శిథిలావస్థకు చేరడంతో ఆ పోల్ కూలిపోతుందనే ఆందోళన నెలకొన్నది. దీనికి తోడు చాలా ప్రాంతాల్లో విద్యుత్ తీగలు మిడిలోపోల్స్ లేకపోవడంతో కిందకు వేలాడుతున్నాయి. స్థానికంగా సబ్ స్టేషన్ లేని కారణంగా కూడా నిత్యం అంతరం ఏర్పడుతుంది. రైల్వే ట్రాక్ కింద నుంచి వైర్ ఉ ఒడడంతో నిత్యం ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రోజుల తరబడి కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నాము. ప్రస్తుతం ఆర్ఎఫ్సీఎల్లో నూతనంగా సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా చేయించినట్లయితే ఈ ప్రాంతంలో విద్యుత్ సమస్యలు చాలా వరకు తొలగుతాయి.కావున లక్ష్మీపురం, ఎల్కలపల్లి గేట్, చైతన్యపురి కాలనీ ప్రాంతాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపి వెంటనే సమస్యలు పరిష్కరించడంతో పాటు ఆర్ఎఫ్సీఎల్ సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా చేయించగలరని కోరారు.



## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

సంగారెడ్డి **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను కలెక్టర్ వల్లూరు క్రాంతి బుధవారం పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న తీరును ఆమె క్షుణంగా చూశారు. పరీక్ష ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను సూచించారు.



## మేరు సంఘం అధ్యక్షుడు కీర్తి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

రామగుండం,**వాస్తవ తెలంగాణ** న్యూస్,పెద్దపల్లి జిల్లా,బుధవారం రోజు స్థానిక కళ్యాణ్ నగర్ లోని మేరు భవన్ లో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో టైలరింగ్ వృత్తి నిర్వహిస్తూ మేరు కులస్తులు టైలర్స్ డే సందర్భంగా కేకును వారి చేతుల మీదుగా కట్ చేసి టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం నూతన కార్యవర్గానికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం సీనియర్ టైలర్ లను టైలర్స్ డే సందర్భంగా వారికి ఘనంగా సన్మానించారు నూతన కమిటీ వారికి పత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా ప్రధాన కార్యదర్శి గట్ల రమేష్ మేరు సంఘం అధ్యక్షుడు కీర్తి నాగరాజు, పంచాయతీ అధ్యక్షులు ఓదెల సర్వేశ్వర్, గౌరవ సలహాదారులు రేకల నర్సయ్య, మాడిశెట్టి వెంకటేశం, కొట్టూరి స్వామి, ఓదెల, రాంమూర్తి, బొమ్మిదేని సత్తయ్య, ఓదెల వినయ్, సీనియర్ ఉపాధ్యక్షులు ముప్పిడి శంకర్, ఓదెల రవి, ఉపాధ్యక్షులు రాపర్తి నరేష్, గూడూరి పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శులు శ్రీరాముల శ్రావణ్, గట్ల వెంకటేష్ గూడూరి



నర్సింహస్వామి, సోషల్ మీడియా ఆర్గనైజర్ కీర్తి రాము, ప్రెస్ మీడియా ఇంచార్జ్ గూడూరి శ్యామ్ సుందర్, గూడూరి పవన్ కుమార్, కార్యవర్గ సభ్యులు కొట్టూరి రాజు, మంథెన సతీష్, గట్ల నరేష్, కీర్తి రమేష్, బొమ్మిదేని వెంకటేష్, మాడిశెట్టి సత్యం, అడప వెంకటేష్, సోమ సతీష్, బొమ్మిదేని రాజు, రామగిరి సంపత్, బుర్ర నరేష్ ,మాడిశెట్టి రాజు, మాడిశెట్టి సాయి, గూడూరి నరేష్, కీర్తి భరత్, తదితరులు పాల్గొన్నారు.

## విష్ణు ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన సదస్సు

నర్సాపూర్,**వాస్తవ తెలంగాణ** :విష్ణు ఉన్నత పాఠశాల నర్సాపూర్ లో ఫిబ్రవరి 28 న జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఫిబ్రవరి 28న సివి.రామన్ తన విజ్ఞానంతో శాస్త్రప్రమోగ ఫలితాలను ప్రపంచానికి చాటి చెప్పినందున ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సం జరుపుకుంటారు.ఈ సందర్భాన్ని విష్ణు ఉన్నత పాఠశాలలో 1 నుండి 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు తమ మేధస్సును ఉపయోగించి వినూత్న ఆవిష్కరణలను రూపొందించి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని విష్ణు పాఠశాల బి విఆర్ఐటి కళాశాల యాజమాన్యం సంయుక్తంగా నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సుతో విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడానికి ఎంతో ద్రోహదపడుతుందని ప్రధానోపాధ్యాయులు జామి అన్నారు.విద్యార్థుల సృజనాత్మకత విజ్ఞానమును పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ సైన్ ఉపాధ్యాయులు, ఇతర ఉ



పాధ్యాయ బృందం మరియు పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు

మేడ్చల్ **వాస్తవ తెలంగాణ** :మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉమానగర్ లో గల సెయింట్ ఆన్స్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కె.శ్రీనివాసరావు గీత కాలేజ్ ప్రిన్సిపల్, సెయింట్ ఆన్స్ ప్రిన్సిపల్ లూర్దు రత్న మరియు సుభాషిని, రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు .పాఠశాల యొక్క విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ కి సంబంధించి చేసిన వివిధ రకాల ప్రయోగాలను పరిశీలించారు . విద్యార్థులు చేసిన ప్రయోగాలను చూసి వారిలో ఉన్న నైపుణ్యతను చూసి ఎంతో ప్రశంసించారు. అంతేకాకుండా సైన్స్ గురించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వాటి అవశ్యకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లూర్దు రత్న మాట్లాడుతూ విద్యార్థులకు



నేటి సమాజంలో సైన్స్ చాలా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలుపుతూ , ప్రయోగాలు చేసిన విద్యార్థులను ప్రశంసిస్తూ , ప్రోత్సహించిన ఉపాధ్యాయులను వారికి సహకరించిన తల్లిదండ్రులను అభినందిస్తూ విద్యార్థులకు బహుమతులను బహుకరించారు .

## మున్సిపల్ జనరల్ ఫండ్ తో అభివృద్ధి కార్యక్రమాలు:కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి

దుండిగల్, **వాస్తవ తెలంగాణ** న్యూస్:బౌరంపేట 17 వార్డు పరిధిలో 24 లక్షలతో కట్టమైసమ్మ నుండి మెయిన్ రోడ్డు వరకు సీసీ రోడ్డు, రజకుల స్మశానవాటిక కాంపౌండ్ 7 లక్షలు, భ్రమరాంబ ఆలయం ముందు నుండి నాసి యాదిరెడ్డి ఇంటివరకు %ఖ+ణ% 8 లక్షలతో అభివృద్ధి పనులు కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు గోనె మల్లారెడ్డి, సరుగారి సత్తిరెడ్డి,యాదయ్య, సురేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి నర్సింహాచారి,సీతారాంరెడ్డి, జి సాయికృష్ణ, తలారి కృష్ణ కుమార్ (కిట్టు), సత్యనారాయణ, శ్రీనివాస్,శంకర్,శ్రీకాంత్, చింటు,నరేష్, రజక సంగం సభ్యులు, సత్తయ్య, రాజు, జీతయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు



## సంగారెడ్డి జిల్లాలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

సంగారెడ్డి **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి జిల్లాలోని 52 పరీక్ష కేంద్రాల్లో 17, 655 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఉదయం 8 గంటలకే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవడం కనిపించింది జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవిందా సంగారెడ్డిలోని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. పరీక్షకు వచ్చే విద్యార్థులందరూ పరీక్ష కేంద్రానికి గంట ముందు చేరుకున్నారు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష రాయమే నీయడం లేదని విద్యార్థులు తెలుసుకొని గంట ముందుగానే చేరుకున్నారు పరీక్షలు ప్రశాంతంగా రాశారు.



## సంగారెడ్డి జిల్లా ఆర్డిఓ రవీందర్ రెడ్డి బదిలీ.

సంగారెడ్డి **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డిని బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఉత్తర్వులను విడుదల చేశారు. నిమ్స్ భూసేకరణ అధికారిగా బదిలీ చేసి, భూసేకరణ అధికారిగా పనిచేస్తున్న వసంత కుమార్ ని సంగారెడ్డి ఆర్డీవో గా ట్రాన్స్ఫర్ చేశారు. తక్షణమే ఈ ఉత్తర్వులు అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు.



## శంకర్పల్లి వైస్ ఎంపీపీగా బొల్లారం ప్రవళిక వెంకట్రెడ్డి



శంకర్పల్లి **వాస్తవ తెలంగాణ** న్యూస్ :రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజు వైస్ ఎంపీపీ నీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకయ్య గౌడ్ మాట్లాడుతూ మొత్తం ఎంపీటీసీల సంఖ్య 13 మంది కాగా ప్రస్తుతం 11 మంది ఉన్నారు. అందులో 9 మంది ఎంపీటీసీలు హాజరు కాగా కొత్తపల్లి ఎంపీటీసీ, కొండకల్ ఎంపీటీసీ, గైరాజరయ్యారు. వైస్ ఎంపీపీకి బొల్లారం ప్రవళిక ను మహాలింగాపురం ఎంపీటీసీ యాదగిరి, ప్రతిపాదించగా పర్వద ఎంపిటిసి వెంకటరెడ్డి బలపర్చారు, ఇంకా పోటీలో ఎవరు లేకపోవడంతో బొల్లారం ప్రవళిక వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పోతిరెడ్డిపల్లి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

సంగారెడ్డి **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ మాట్లాడుతూ. సైన్సు అనేది మానవునికి నిత్యజీవితంలో ఎంతో ముఖ్యమైందని, సైన్సు అనేది ఒక ప్రయోగశాల అని, సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు





## ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఎయిర్పోర్టులో ఘన స్వాగతం

పటాన్చెరు, **వాస్తవ తెలంగాణ** న్యూస్:విదేశీ పర్యటనను ముగించుకొని మంగళవారం హైదరాబాద్ చేరుకున్న పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కళ్ళకల్ ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన సదస్సు

మనోహరబాద్ **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి నవీన్ :
విష్ణు ఉన్నత పాఠశాల నర్సాపూర్ లో ఫిబ్రవరి 28 న జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఫిబ్రవరి 28న సివి.రామన్ తన విజ్ఞానంతో శాస్త్రప్రమోగ ఫలితాలను ప్రపంచానికి చాటి చెప్పినందున ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సం జరుపుకుంటారు.ఈ సందర్భ%శీ%గ కళ్ళకల్ , మరియు మనోహరబాద్ మండల కేంద్రంలోనీ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 6 నుండి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు తమ మేధస్సును ఉపయోగించి వినూత్న ఆవిష్కరణలను రూపొందించి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉన్నత పాఠశాల నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సుతో చెట్లు , ముడా నమ్మకాలపై అవగాహన , కల్పించారు, విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడానికి ఎంతో ద్రోహదపడుతుందని ప్రధానోపాధ్యాయులు జామి అన్నారు.విద్యార్థుల సృజనాత్మకత విజ్ఞానమును పలువురు అభినందించి, గెలుపొందినవిద్యార్థులకుబహుమతులను అందజేశా-



-రు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ సైన్ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అవినీతి అక్రమాలు తారస్థాయికి చేరాయి



బాపట్ల జిల్లా **వాస్తవ తెలంగాణ** న్యూస్ :వేగేశన నరేంద్ర వర్మ టిడిపి జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బుధవారం బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేగశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న డివైడర్లు తొలగించిన స్థానంలోనే ఏర్పాటు చేస్తున్నారే కానీ రోడ్డుకు మధ్యలో అధికారులు ఇచ్చిన మార్కింగ్ ప్రకారం జరగటం లేదన్నారు.. శ్రీనివాస్ నగర్ కాలనీ వద్ద కాలనీవాసులకు దారి ఇచ్చేందుకు ఎమ్మెల్యే కోన రఘుపతి లంచం డిమాండ్ చేస్తున్నారని ప్రజలు చర్చించుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. సాయి ప్యాలెస్ ఎదురు రోడ్డుపై తొలగించిన స్థానంలోనే మరల డివైడర్ కొత్తగా నిర్మాణం చేస్తున్నారని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డుకి మధ్యలో డివైడర్లను నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. డివైడర్లు తొలగించిగా వచ్చే ఇసుక రాయి ముక్కలులను వైసిపి పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు తన సొంత స్థలంలో తోలుకోవడం ఏమిటంటే ప్రశ్నించారు. జగనన్న కాలనీలో పల్లపు ప్రాంతాల్లో నీళ్లు నిలబడి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం మీ కళ్ళకు కనిపించలేదా అక్కడకి ఎందుకు తోలలేదని ప్రశ్నించారు. ఇటీవల వేసిన సైడ్ కాల్వల ప్రక్కన కొత్త వాటర్ పైపులైను లీకేజీలకు మరమ్మత్తులు ఏమీ చేయకుండా వాటిపై రోడ్లు వేయడం వలన వాటర్ లీకేజీ జరుగుతుదని దీంతో త్రాగునీటిలో మురుగునీరు కలవడం వలన కలుషితమై ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఎమ్మెల్యే కోన బాపట్లలో ఇసుకను తవ్వి కోట్లలో అవినీతి సొమ్మును పోగేసుకున్నారని మీ అవినీతి అక్రమాలే మీ ఓటమికి చిహ్నంగా మారబోతున్నాయని ఎమ్మెల్యే కోనాను హెచ్చరించారు. విద్యా కేంద్రంగా పేరు ఉన్న బాపట్లను బాపట్ల వైసిపి నాయకులు గంజాయి కేంద్రంగా మార్చేశారని గంజాయి మత్తులో దాడులు హత్యలు జరిగే సంస్కృతి ఏర్పడటం బాధాకరమన్నారు. వైసిపి నాయకులు చేస్తున్న తప్పులు అవినీతి అక్రమాలను ఎత్తిచూపే టిడిపి నాయకులపై సామాజిక మాధ్యమాల్లో దూషించటం వైసిపి కేడర్ కే చెందిదన్నారు. వైసిపి నాయకులు దుర్భాషలాడుతున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసిన పోలీసులు కూడా ఏమి చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. త్వరలోనే టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని తప్పు చేసిన ప్రతి ఒక్కరు తప్పక మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తానికొండ దయా బాబు, తోట నారాయణ, గొల్లపల్ల శ్రీనివాసరావు, నాగరాజు, ఫరీద్ ,కొల్లూరి వెంకటరావు,సలగల సురేష్,బొడ్డు గోవింద్, సూరగాని శేఖర్, షాక,దార అశోక్,యలవల వెంకటేశ్వర్లు, ఖాన్ తదితరులు ఉన్నారు.

# మేరుగ మురళీ ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన క్రిస్టియన్ సెల్ తిరుపతి జిల్లా కార్యదర్శి మద్దూరు స్వరూప్



కోట **వాస్తవ తెలంగాణ** న్యూస్ :కోట లో జరిగిన మూడు మండలాల సిద్ధం సభలో శాసనమండలి సభ్యులు గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగా మురళీ ని క్రిస్టియన్ సెల్ జిల్లా కార్యదర్శి మద్దూరు స్వరూప్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూల మాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసారు ఈ సందర్భంగా మేరిగా మురళీ మాట్లాడుతూ చిన్న వయసులో పదవి రావడం సంతోషం గా ఉందని రానున్న ఎన్నికల్లో వైస్సార్సీపీ జగనన్న గెలుపుకి తన గెలుపుకి క్రిస్టియన్ సమాజం తరపున సహకరించాలని తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి రెవ.మద్దూరు జోసెఫ్,పాస్టర్ ఇమ్మానుయేల్,మనోజ్, దానియేలు క్రిస్టియన్ సభ్యులు పాలఘోన్నారు

# ఏ.వి.ఆర్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**ఆలోచింపచేసిన విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలు.**




**వాస్తవ తెలంగాణ** :పీలేరు, ఫిబ్రవరి 28: అన్నమయ్య జిల్లా, పీలేరు పట్టణం, ఏ.వి.ఆర్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పై కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు లోకేశ్వర్ రెడ్డి, పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 28వ తేదీ దేశానికి చాలా ప్రత్యేకమైన రోజు. భారత దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ గౌరవార్థంగా జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారు.1928లో ఫిబ్రవరి 28న సీవీ రామన్ 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్నట్లు ప్రకటించారు. ఈ ఆవిష్కరణకు 1930లో ఆయన నోబెల్ బహుమతి పొందారు. ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవాలని 1986లో ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి ప్రతి ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఏ.వి.ఆర్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలు పలువురిని ఆలోపింపచేసాయి. అందులో ఉత్తమ నమూనాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు మండల విద్యాధికారులు చేతులమీదుగా అందజేయడం జరిగింది. పై కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శోభా ప్రకాష్, సైన్స్ ఉపాధ్యాయులు అంజలి, భాను, ఇంచార్జ్ లు అనూష, వెంకటేష్, బోధన సిబ్బంది రెడ్డి భాస్కర్, చంద్రయ్య, శ్యామల, మెహర్, రేష్మ, శివరాణి, సైరాబాను, ప్రత్యూష, శోభ, శిరీష, సుభాషిని జోష్న, వ్యాయామ ఉపాధ్యాయులు అక్బర్, విద్యార్థులు, తల్లిదండ్రులు

# ఆలూరులో ఘనంగా టైలర్స్ దినోత్సవం జరుపుకున్న టైలర్లు.







ఆలూరు ఫిబ్రవరి 28 **వాస్తవ తెలంగాణ** న్యూస్: ఆలూరు పట్టణంలోని టైలర్స్ సీఐటీయూ నాయకులు కే పి నారాయణస్వామి, షాకీర్, కృష్ణ ఆధ్వర్యంలో రోడ్డు భవనాల అతిథి గృహం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి టైలర్స్ ఐక్యత వర్ధిల్లాలి విలియమ్స్ హౌ అమర్ హై అంటూ నినాదాలు చేస్తూ అంబేద్కర్ కూడా చేరుకొని అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ నుండి బయలుదేరి మెయిన్ బజార్ మీదుగా గోవర్ధన్ టాకీస్ బళ్లారి చౌరస్తా చుట్టుకొని సిపిఎం కార్యాలయం చేరుకున్నారు. అక్కడ టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్, కార్యదర్శి ఉరుకుందు, ట్రెజరర్ రాఘవేంద్ర, రాము,విష్ణుమూర్తి, అక్బర్, బాబు, నాగవేణి, హనుమంతమ్మ, శేఖర్ తదితరుల టైలర్ల సమక్షంలో కేక్ కట్ చేసి టైలర్ల దినోత్సవం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విలియమ్స్ హౌ మొట్టమొదటిసారి కుట్టు మిషన్ కనిపెట్టాడు ఆయన జన్మదినం ఫిబ్రవరి 28 అందుకే ఈ దినాన్ని టైలర్స్ దినోత్సవం గా ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని అన్నారు. సిఐటియు నాయకులు నారాయణస్వామి మాట్లాడుతూ టైలర్స్ యూనియన్ అంటే అందరూ ఐక్యమత్యంగా ఉండాలి ఎవరికి ఏ ఆపదకు వచ్చినా తమ వంతు సహాయం చేసే విధంగా ప్రతి ఒక్క టైలర్ మంచి మనసు కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా టైలర్ లందరూ జాయింట్ అకౌంట్ ఓపెన్ చేసి ప్రతినెల తమకు తోచినంత టైలర్లు సహాయ నిధికి సొమ్ము సమకూర్చుకోవాలి, ఎవరికి ఏ ఆపద వస్తుందో తెలియదు కావున మనమందరము మనలో మన వారిని కాపాడుకోవడానికి కొంత సొమ్మును భద్రపరుచుకొని ఉంచుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా టైలర్లకు అనేక సమస్యలు ఉన్నాయి ఆ సమస్యలు పరిష్కారం కావాలంటే టైలర్లంతా ఐకమత్యంగా ఉండాలి ఏ సమస్య వచ్చినా మేమున్నాము అంటూ ముందుకు సాగినప్పుడే మన సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. టైలర్ల లో ఎంతోమంది పేదవారు ఉన్నారు కనీసం తలదాచుకోవడానికి నీడ కూడా లేదు అలాంటివారు బాడుగ ఇళ్లలో కాపురం చేస్తున్నారు కావున మీరంతా ఐక్యమత్యంగా పోరాడి మీ వెంట మేముంటాము మీకు రావలసిన హక్కులను మీరు సాధించుకోవాలి ప్రతి ఒక్క టైలర్ కి ఇంటి స్థలం వచ్చే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని మరి ముఖ్యంగా మహిళలు చాలామంది టైలర్ వృత్తిలో ఉన్నారు వారిని కూడా మీలో కలుపుకొని వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించే విధంగా ప్రభుత్వంతో పోరాటాలు చేయాలని అన్నారు. టైలర్లకు ప్రభుత్వం ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయాలి, ఇంటి స్థలాలు కేటాయించాలి, ముఖ్యంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలి, ఆర్థిక సహాయం చేసి టైలర్ లను ప్రభుత్వమే ఆదుకోవాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు పట్టణంలోని సుమారు 100 మందికి పైగా టైలర్లు ఈ టైలర్ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఈవీఎంలను రద్దుచేయాలి బ్యాలెట్ పేపర్ ఎన్నికలు నిర్వహించాలి

# ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఉద్యమం

**గూడూరు ఈవీఎంలను రద్దుచేయాలి బ్యాలెట్ పేపర్ ఎన్నికలు నిర్వహించాలి ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఉద్యమం**

**గూడూరు నుండి పదివేల పోస్ట్ కార్డుల సేకరణే లక్ష్యం**

**తొలిరోజు పోస్ట్ కార్డు సంతకాల సేకరణకకు విశేష స్పందన**

**పోస్టల్ కార్డులతో ఐక్యవేదిక సభ్యులు. మాట్లాడుతున్న ఐక్యవేదిక సభ్యులు సంతకాలు, వివరాలను నమోదు చేసుకుంటున్న టీడీపీ మైనారిటీ నాయకులు**



గూడూరు, **వాస్తవ తెలంగాణ** .: ఈవీఎంలను రద్దు చేయాలి.. బ్యాలెట్ పేపర్ తోనే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ భారత లౌకిక రాజ్యాంగ పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం పోస్ట్ కారుల ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక సభ్యులు పట్టణ ప్రజల నుండి పోస్ట్ కార్డులలో వివరాలను నమోదు చేశారు. ఈవీఎంలు వద్దు బ్యాలెట్ ఎన్నికలే ముద్దు అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఐక్యవేదిక సభ్యులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ ఈసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఇకపై ఎన్నికలు ఉండవన్నారు. ఈవీఎంలతో ఎవరు లబ్ది పొందుతున్నారో దేశ ప్రజలకు బాగా తెలుసన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే బ్యాలెట్ ఓటింగ్ తప్పనిసరి అన్నారు. ఐక్యవేదిక ఉద్యమంలో అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, ప్రజలు భారీగా పాల్గొని రానున్న ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ తో నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఐక్యవేదిక సభ్యులు, టీడీపీ మైనారిటీ సెల్ నాయకులు ఎండీ. అబ్దుల్ రహీం మాట్లాడుతూ ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలు ఈవీఎంలను రద్దు చేశాయన్నారు. కేవలం పది దేశాలు మాత్రమే ఈవీఎంలతో ఎన్నికలు నిర్వహిస్తున్నాయన్నారు. టెక్నాలజీ అభివృద్ధి చెందిన తర్వాత మన జేబులో ఉండే ఫోన్లనే హ్యాక్ చేసి డబ్బులు దోచేస్తున్న హ్యాకర్స్ ఉన్నారని మనం వింటూనే ఉన్నామన్నారు. ఈ క్రమంలో ఈవీఎంలు టాంపరింగ్ కు గురయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయనడంలో సందేహం లేదన్నారు. బ్యాలెట్ ఓటింగ్ తోనే పారదర్శకత ఉంటుందన్నారు. పాత పద్ధతిలోనే బ్యాలెట్ పేపర్ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమీషన్ కు టీడీపీ, ఐక్యవేదిక తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. సీపీఎం నాయకులు పామంజి మణి మాట్లాడుతూ ఈవీఎంలను రద్దు చేసేంత వరకూ ఐక్యవేదిక తరపున ఉద్యమం కొనసాగిస్తామన్నారు. ఐక్యవేదిక కోట మండలం అధ్యక్షులు, సామాజిక కార్యకర్త షేక్. రఫీ మాట్లాడుతూ కోట మండలంలో మూడురోజులుగా పోస్ట్ కార్డుల ఉద్యమం నిర్వహిస్తున్నామన్నారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో గూడూరులోనూ ఈ ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఏ ఒక్క పార్టీకి ఈవీఎంలతో ఎన్నికలు అనుకూలంగా మారకూడదన్నారు. బ్యాలెట్ పేపర్ ఎన్నికలతోనే ప్రజాస్వామ్యం దేశంలో సజీవంగా ఉంటుందన్నారు. ఐక్యవేదిక సమన్వయకర్త షేక్. జమాలుల్లా మాట్లాడుతూ గూడూరు పట్టణంలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో బ్యాలెట్ పేపర్ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ పదివేల పోస్ట్ కార్డులను సేకరించి రాష్ట్రపతి, ఎన్నికల కమీషన్ కు పంపించనున్నట్లు తెలిపారు. అనంతరం పోస్ట్ కార్డుల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలిరోజు పోస్టల్ కార్డు ఉద్యమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక సభ్యులు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా, రైతు సంఘం నాయకులు, సీవీఆర్. కూమార్, ఏఐటీయూసీ నాయకులు ఎంబేటి చంద్రయ్య, సీపీఎం సెంట్రల్ శాఖా కార్యదర్శి జోగి శివ కుమార్, పామంజి మణి, సురేష్, సీఐటీయూ నాయకులు బీవీ. రమణయ్య, బుడతాటి చంద్రయ్య, దర్గా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, ఇన్సాఫ్ సమితి, మైనారిటీ నాయకులు అన్వర్ బాష, పఠాన్ మహబూబ్ అలీ, గోల్డ్ గౌస, షరీఫ్, షానవాజ్, సంధాని భాయ్, ఇమామ్ ఇబ్రహీం,

# మళ్లీ ముఖ్యమంత్రి జగనే

**ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్.**



చింతలపూడి **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి : ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు క్యాంప్ కార్యాలయాన్ని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ బుధవారం చింతలపూడిలో ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియాతో ఎంపీ శ్రీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల పక్షాన అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గడపను తాకాయని, మరల రాబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా ఓటు వేసి గెలిపించుకొని మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలని పేదలకు అందించేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త నడుంబిగించి ఎన్నికల వరకు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి కంటే చింతలపూడి కి స్థానిక అభ్యర్థి కంభం విజయ రాజును మనం గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చింతలపూడి కి జరుగుతుందని ఆయన అన్నారు. విజయరాజు చింతలపూడి స్థానికుడు కాబట్టి, మన ప్రాంతంలో ఉన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు పై విజయరాజుకి పూర్తిగా అవగాహన ఉందని, కనుక విజయ రాజును మనమందరం ఆశీర్వదించి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇద్దామని ఆయన అన్నారు. అలాగే పార్లమెంట్ ఏలూరు ఎంపీ అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన కారుమూరి సునీల్ కు ఓటు వేసి సునీల్ ను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ జగ్గవరపు జానకి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు మేడవరపు అశోక్, మందలపు సాయిబాబా, చింతలపూడి సొసైటీ చైర్మన్ ఆతుకూరి సుబ్బారావు, జడ్పిటిసి నీరజ, ఎంపీపీ డాక్టర్ రాంబాబు, నాయకులు గద్దమడుగుల రాజేష్ నాయుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామ్ రాజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# యువతతోనే దేశ సమగ్రత వృద్ధి ఆకట్టుకున్న సైన్సు ఎక్స్ పో



బాపట్ల జిల్లా **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి :యువతను ప్రోత్సహిస్తే వారి ఎదుగుదలతోనే దేశ సమగ్రత వృద్ధి చెందుతుందని బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవి కుమార్ పేర్కొన్నారు. సైన్స్ డే సందర్భంగా పట్టణ శృంగారపురంలోని జేమ్స్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన సైన్స్ ఎక్స్ పో శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు ప్రయోగాలు రూపొందిచడంపై ఆసక్తి కనబరిస్తే విద్యాభ్యాసంపై మక్కువ పెరుగుతుందని అన్నారు. దీంతో విద్యలో రాణించటానికి ఎక్కువ అవకాశం ఉందన్నారు. నేటి సమాజం నూతన పొంతలు తొక్కుతున్న వేళ విద్యార్థి లోకాన్ని ప్రోత్సహించేలాగా ప్రయోగాలను రూపొందించడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బడ్జెట్ ను కేటాయించాలని సూచించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాల పట్ల ఆయన సంతోష వ్యక్తం చేశారు. పార్లమెంట్ నిర్వాహణ విద్యార్థులలో అవగాహన పెంచే విధంగా ప్రయోగాత్మకం క్యాబినెట్ సమావేశాన్ని నిర్వహించటాన్ని ఆయన అభినందించారు. విద్యార్థుల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఆదేళ్ల విజయకుమార్ ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక్క సారి ఒక్క అవకాశం బీజేపీకి ఇవ్వండి

**కేంద్ర పెద్దల సహకారంతో గూడూరును అభివృద్ధి చేసి చూపిస్తాము.**

**బీజేపీలి గూడూరు నియోజకవర్గ కన్వీనర్.**

**పారిచర్ల భైరప్ప.**



గూడూరు ,**వాస్తవ తెలంగాణ** :కేంద్ర పార్టీ, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ప్రజాపోరు యాత్ర-2 ను విస్తృతంగా గూడూరు నియోజకవర్గ పరిధిలోని కోట, వాకాడు,చిట్టమూరు, చిల్లకూరు, గూడూరు రూరల్, గూడూరు పట్టణంలో విస్తృతంగా సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు గూర్చి తెలియజేయడము,అదేవిధంగా లబ్దిదారులతో సమావేశం నిర్వహిస్తూ కేంద్రంలో బీజేపీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు మూడోసారి అవుతున్న సందర్భంగా గూడూరు నియోజకవర్గ ప్రజలు అందరూ బీజేపీకి మద్దతు ఇవ్వాలని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గూడూరు ప్రజలు కమలం గుర్తుపై ఓటువేసి మద్దతు ఇవ్వాలని, అదేవిధంగా గూడూరును ఆధునిక వసతులతో కేంద్ర మంత్రుల సహకారంతో అభివృద్ధి చేసి చూపిస్తాము అని ,ప్రాంతీయ పార్టీల ప్రజా ప్రతినిధులు వారి దృష్టి మొత్తం గూడూరు నియోజకవర్గ పరిధిలోని ఆదాయ వనరులు పై దృష్టి పెట్టి వారి వ్యక్తిగత ఆస్తులు అభివృద్ధి చెందినాయి కానీ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కానీ, నియోజకవర్గ మౌలిక వసతులు అభివృద్ధి ఏమాత్రం పట్టించుకోకుండా గాలికి వదిలేసి ,ప్రస్తుతం ఎన్నికల దృష్ట్యా ప్రజలును మభ్యపెట్టి మళ్ళీ ప్రజలను మోసంచేయడానిక సిద్ధం, సంసిద్ధం అంటున్నారు. వీరి అవినీతి ఆగడాలు అడ్డుకోవాలంటే ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ బీజేపీ వల్లనే సాధ్యం అవుతుందని,గూడూరు నియోజకవర్గ ప్రజలు చాలా తెలివైన వారు,వివేకవంతులు గనుక ఒక్క సారి ఆలోచన చేసి ఒక్క అవకాశం బీజేపీకి గూడూరు నియోజకవర్గములో ప్రజలు ఇవ్వాలని శిరస్సు వంచి చేతులు జోడించి నమస్కరిస్తూ ప్రాధేయ పడడము జరిగిందన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి అందజేసిన-ఎమ్మెల్యే



**వాస్తవ తెలంగాణ** న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి): మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ కానాజీగూడకు చెందిన విజయ కుమారి అనారోగ్యంతో బాధపడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి కి దరఖాస్తు చేసుకోగా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసిరూ. 1,50,000/-విలువగల మంజూరైన పత్రన్ని లబ్ధిదారురాలు విజయ కుమారి కుటుంబ సభ్యులకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారిలిచేతుల మీదుగా అందజేశారు.

# ఘనంగా జర్నలిస్టు జన్మదిన వేడుకలు

రామన్నపేట - **వాస్తవ తెలంగాణ** న్యూస్ :రామన్నపేట మండల జర్నలిస్టు,శ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ లవణం ఉపేందర్ జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కణతాల శశిధర్ రెడ్డి,ఎండి తఖియోద్దిన్, కొండ మల్లేశం గౌడ్,శివరాత్రి రమేష్,జినుకల శ్రీనివాస్,కుకుడాల మహేందర్ రెడ్డి,నాయకులు కూనూరు ముత్తయ్య పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# అన్నప్రాసన వేడుకల్లో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం **వాస్తవ తెలంగాణ** :రాయల నాగేశ్వరరావు గారి మనవడి అన్నప్రాసన వేడుకలలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వ-రావు ది. 28. 02. 2024 ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామంలో చల్లపల్లి గార్డెన్%డ% ఫంక్షన్ హాల్ టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు గారి మనవడి అన్నప్రాసన వేడుకలలో వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు పాల్గొని చి: అర్జున్ ఈశ్వర్ ను ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, సాధు రమేష్ రెడ్డి గారు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ గారు,తదితరులు పాల్గొన్నారు..

# యువతకు వృత్తి నైపుణ్యంలో శిక్షణ






**యువతకు ఉపాధి రంగాల్లో శిక్షణ: వంశీ కోరా**
**శ్రీ సరస్వతి విద్యా పీఠం ఆధ్వర్యంలో శిక్షణ**

హైదరాబాద్: ఫిబ్రవరి 28,**వాస్తవ తెలంగాణ** న్యూస్ :యువతలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఇలాంటి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని అపెక్స్ ఆన్ ఇండియా చీఫ్ డేటా అనలిస్ట్ ఆఫీసర్ వంశీ కోరా అన్నారు. హైదరాబాద్ బండ్లగూడ జాగీర్ లోని శ్రీ శారదా ధామంలో శ్రీ సం-స్వతి విద్యా పీఠం ఆధ్వర్యంలో అపెక్స్ ఆన్ ఇండియా సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ రంగంలో యువతకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. యువత ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. శిక్షణ పొందిన యువత భవిష్యత్తులో ఎన్నో ఉద్యోగ, ఉపాధిని పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. శ్రీ సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు. అందులో భాగంగా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. శిక్షణ పొందుతున్న యువతను శిక్షణ అందిస్తున్న తీరుతెన్నులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అపెక్స్ ఆల్ ఇండియా సీనియర్ లీడర్ వెంకటస్వామి బృందం, శిక్షణ పొందుతున్న యువత పాల్గొన్నారు

# శ్రీ ఆదిత్య కాన్సెప్ట్ స్కూల్ నందు ఘనంగా విద్యార్థుల సైన్స్ ఫెయిర్





వనస్థలిపురం,ఫిబ్రవరి28 :**వాస్తవ తెలంగాణ** న్యూస్ :వనస్థలిపురంలోని శ్రీ ఆదిత్య కాన్సెప్ట్ స్కూల్లో సైన్స్ డే పురస్కరించుకొని విద్యార్థులు సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఆదిత్య స్కూల్ చైర్మన్ సుధాకర్ రావు సైన్స్ ఫెయిర్ ని రిబ్బన్ కట్ చేసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. 4వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని వివిధ సైన్స్ ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. దీనిలో భాగంగా చైర్మన్ సుధాకర్ రావు విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. వివిధ స్కూల్లల్లో నుండి విద్యార్థులు పాల్గొని ఎంతో ఉత్సాహంగా సైన్స్ ఫెయిర్ తిలకించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదిత్య కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ సుధాకర్ రావు, డైరెక్టర్ సరిత, ప్రిన్సిపల్ బ్యూలా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో వైకాపా అద్వర్యంలో మేం సిద్ధం







గూడూరు, **వాస్తవ తెలంగాణ** :మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా బూత్ కన్వీనర్లకు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, సర్వేపల్లి నియోజకవర్గ అబ్జర్వర్ కోడూరు కల్పలత తదితరులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగ మురళీ ధర్ మాట్లాడుతూ. వచ్చే ఎన్నికలకు రానున్న 45 రోజులు ఎంతో ముఖ్యమని తెలిపారు. బూత్ కన్వీనర్లు ఇప్పటినుండి పనిచేయాలన్నారు. ప్రస్తుతానికి గంట సేపు పనిచేయాలని,ఆ తరువాత గంటలు పెంచుకుందామన్నారు. ఓటరు జాబితాలను నిశితంగా పరిశీలించారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ. అందరం కలిసి కట్టుగా ఈ 45 రోజులు కష్టపడి పనిచేద్దామని పిలుపు నిచ్చారు. సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగా ఈ 45 రోజులు గడప గడపకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎవరినీ విమర్శించాల్సిన అవసరం లేదని,మన ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళితే విజయం మనదేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లుగా ప్రతి గడపకు వెళ్ళి..సంక్షేమ పథకాలు అందాలంటే వైకాపాను గెలిపించాలని కోరుదామని దేవసేనమ్మ వివరించారు ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బోమిడి శ్రీనివాసులు,నాయకులు నశిన నాగులు,రాజారెడ్డి,శ్రీనివాసులు,ఎంపిపి గురవయ్య, రమేష్, కోదండ రామయ్య, సురేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సునీల్ రెడ్డి, గోపాల్ యాదవ్, సాయి, ముని, మైనార్టీ నాయకులు మగ్దుం మొహిద్దిన్, అజీజ్ ఖాన్, జహీర్, హాషిం, అహ్మద్ భాషా, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదంలో చనిపోయినవ్యవసాయ కూలీలను ఆదుకోవాలి



**తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలి.**
**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు**

సూర్యాపేట టౌన్, బుధవారం 28 ( **వాస్తవ తెలంగాణ** న్యూస్): కూలి పనులకు పోతుండగా ప్రమాదవశాత్తు ఖమ్మం -సూర్యాపేట జాతీయ రహదారిపై మోతే మండల కేంద్రంలోబస్సు,ఆటో ఢీకొని కూలి పనులకు పోయే మునగాల మండలం రామ సముద్రం గ్రామానికి చెందిన ముగ్గురు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారని ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం 30 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునగాల మండలం రామసముద్రం గ్రామానికి చెందిన 12 మంది కూలీలు వ్యవసాయ పనుల నిమిత్తం మోతే మండలం హుస్సేన బాధ గ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని అన్నారు. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా, మిగతా వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రభుత్వం వారందరికీ మెరుగైన వైద్యం అందించి గాయపడిన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా తక్షణ చర్యలు ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు.

# సమాచారమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన వికలాంగుల కమిటీ సభ్యులు



కూసుమంచి **వాస్తవ తెలంగాణ** : ఈరోజు 28 2 2024 కూస-మంచి మండలం వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడుతోడెటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని కలిసి కూసుమంచి మండలంలో ఉన్న వికలాంగుల సమస్యలను వివరించడం జరిగింది ముఖ్యంగా1. వికలాంగుల ఆత్మగౌరవ భవనం కట్టించాలని 2. చదువుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క వికలాంగుడికి మూడు చక్రాల స్కూటీ ఇప్పించాలని 3. వికలాంగులందరికీ ఇల్లు మంజూరు చేయించాలని 4. ప్రతి ఒక్క వికలాంగునికి తెల్ల రేషన్ కార్డు ఇప్పించాలని 5 బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని 6. అర్హత కలిగిన వికలాంగులకు పెన్షన్ మంజూరు చేయించాలని మంత్రి గారిని కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కూసుమంచి మండలం వికలాంగుల హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షులు ఇరుగు రంగ కార్యదర్శి నేతగాని గోపి కోశాధికారి బానోత్ సర్వ సహాయ కార్యదర్శి ఓర్సు రామారావు మండల కమిటీ సభ్యులు సమ్మెట శీను భూక్య బాలు బానోత్ నాగేశ్వ-రరావు బోడా ప్రసాద్ సరిత పాల్గొనడం జరిగింది

# బొల్లారం శాస్త్రి హైస్కూల్లో సైన్స్ డే వేడుకలు




**వాస్తవ తెలంగాణ** న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి): అల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారంలో శాస్త్రి హైస్కూల్లో సైన్స్ డే ప్రతి ఏడాది ఫిబ్రవరి 28 వ తేదీ జరుపుకుంటున్నారు. మనదేశంలో మొదటిసారి నోబెల్ ప్రైజ్ సాధించిన భారతీయ శాస్త్రవేత్త సి.వి రామన్ గారు. అందుకే మనం సైన్స్ డే దినోత్సవం జరుపుకుంటున్నాము శాస్త్రి ఉన్నత పాఠశాలలో నాలేజ్ అండ్ ఫన్ ఎగ్జిబిషన్ అనే పేరుతో మా పాఠశాల నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పీ.జీ శ్రీనివాస్ రావు,ప్రధాన ఉపాధ్యాయులు మీనా రాణి,ఉపాధ్యాయులు సునీల,అరుణ,సత్య,అశ్విని, లావణ్య,భానురేఖ,తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరిలో ఎరువుల నిల్వల పరిశీలన

ఉదయగిరి **వాస్తవ తెలంగాణ** ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో ఎరువుల నిల్వలను జిల్లా మార్క్ ఫెయిడ్ మేనేజర్ పవన్ కుమార్ వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బనగానిపల్లి జి చెరువుపల్లి అప్ప సముద్రం గుడి నర్వ ఆర్బి కేంద్రాల పరిధిలో రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించాలని సిబ్బందికి సూచించారు



# వి ఎస్ యూ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




నెల్లూరు, **వాస్తవ తెలంగాణ** :కాకుటూరు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రా%శీ%గణం లోని సర్ సి.వి. రామన్ సెమినార్ హాల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి. యం. సుందరవల్లి పాల్గొని, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జి. యం. సుందరవల్లి మాట్లాడుతూ.1928 సంవత్సరం శాస్త్రీయ చరిత్రలో ఒక కీలక ఘట్టం, ఫిబ్రవరి 28న సర్ సి.వి. రామన్, ఒక ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త, మనం కాంతి మరియు పదార్థాన్ని గ్రహించే విధానాన్ని విప్లవాత్మకంగా మార్చి ఒక దృగ్విషయాన్ని ఆవిష్కరించారు. రామన్ ఎఫెక్ట్, ఇది తెలిసినట్లుగా, పారదర్శక పదార్థం గుండా వెళుతున్నప్పుడు కాంతి వికీర్ణాన్ని వివరిస్తుంది, ఫలితంగా వివిధ తీవ్రతలతో కొత్త తరంగదైర్ఘ్యాలు కనిపిస్తాయి. ఈ దృగ్విషయం, అధిక తీవ్రత కోసం "స్టోక్స్ లైన్స్" మరియు తక్కువ తీవ్రత కోసం "యాంటీ-స్టోక్స్ లైన్స్" అని పిలుస్తారు, ఇప్పుడు దీనిని "రామన్ స్కాటరింగ్"గా సూచిస్తారు. సర్ సి.వి. ఫిబ్రవరి 28న రామన్ యొక్క లోతైన అంతర్దృష్టి ప్రభుత్వం ఈ రోజుని "జాతీయ సైన్స్ డే"గా ప్రకటించడానికి దారితీసింది, దీనిని "రామన్స్ డే" అని కూడా పిలుస్తారు.

సర్ సి.వి. రామన్ యొక్క ఆవిష్కరణ వివిధ రంగాలలో సుదూర ప్రభావాలను కలిగి ఉంది:

- కొత్త పదార్థాల సృష్టి మరియు పరమాణు ప్రకంపనల అధ్యయనంతో సహా పరమాణు మరియు పరమాణు అధ్యయనాలలో పురోగతి.
- రేడియోధార్మికత, పరమాణు శక్తి మరియు అణు భౌతిక శాస్త్రాన్ని అర్థం చేసుకోవడం.
- రామన్ స్పెక్ట్రోస్కోపీ వంటి పద్ధతుల ద్వారా మధుమేహం మరియు క్యాన్సర్ వంటి వ్యాధులను నిర్ధారించడం వంటి వైద్యంలో అప్లికేషన్.
- %జూ2, జూ, ాూ%2 మరియు %ూ%3 వంటి కాలుష్య కారకాల కోసం పర్యావరణ పర్యవేక్షణ.
- పెస్ట్ కంట్రోల్ మరియు నేల విశ్లేషణ కోసం వ్యవసాయ అనువర్తనాలు.
- ప్లాస్టిక్‌ల అధ్యయనంతో సహా మెటీరియల్ సైన్స్‌కు సహకారం.
- కాంతి ప్రవర్తనపై మన అవగాహనను పెంపొందించడం, ఆప్టిక్స్ మరియు ఫోటోనిక్స్‌లో అప్లికేషన్‌లకు దారితీయడం.

సైన్స్ అనేది ఒక సబ్జెక్ట్ మాత్రమే కాదుబీ అది ఒక జీవన విధానం. ఇది మనకు తెలియని వాటి నుండి తెలిసిన వాటికి, సందిగ్ధత నుండి స్పష్టతకు మార్గనిర్దేశం చేస్తుంది మరియు పురోగతి వైపు నమ్మకమైన మార్గాన్ని అందిస్తుంది.ఈ రోజు, మనం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నప్పుడు, ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, సామాజిక మరియు సాంకేతిక పురోగతికి శాస్త్రీయ జ్ఞానం ఎలా మూలస్తంభంగా మారిందో ఆలోచించుకుందాం. విజ్ఞాన శాస్త్రమే ప్రగతి పథం అని గుర్తిద్దాం. సర్ సివి వారసత్వాన్ని గౌరవిద్దాం. రామన్ మరియు జ్ఞానం యొక్క సరిహద్దులను విస్తరించడానికి అవిశ్రాంతంగా కృషి చేసే వారందరూ. వారి అంకిత భావం రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.రామచంద్రా రెడ్డి గారు మాట్లాడుతూ.సర్ చంద్రశేఖర వెంకట రామన్ పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ ఆఫ్ సైన్స్‌లో 1907 నుండి 1933 వరకు పనిచేసిన తమిళ బ్రాహ్మణుడు. ఇక్కడ, అతను భౌతిక శాస్త్రానికి సంబంధించిన వివిధ అంశాలపై పరిశోధన చేసాడు, అందులో ఒకటి రామన్ ఎఫెక్ట్, ఇది భారతీయ చరిత్రలో సైన్స్ రంగంలో గొప్ప ఆవిష్కరణగా గుర్తించబడింది. 1986లో నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ (%చీజూూజ%) ఫిబ్రవరి 28ని నేషనల్ సైన్స్ డేగా గుర్తించాలని భారత ప్రభుత్వాన్ని కోరింది. ప్రభుత్వం దానిని ఆమోదించి 1986లో ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించింది. మొదటి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఫిబ్రవరి 28, 1987న జరుపుకున్నారు.(సామజిక సేవ విభాగ సంచాలకులు గూడూరు) డి.యుగందర్ మాట్లాడుతూ 28 ఫిబ్రవరి 1928న, భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి . వి.రామన్, పదార్థం యొక్క అణువులతో అస్థిర ఘర్షణలలో కాంతిని చెదరగొట్టే దృగ్విషయం యొక్క అద్భుతమైన ఆవిష్కరణను చేశారు.

ఈ ఆవిష్కరణ తరువాత దానిని కనుగొన్న వారి పేరు మీద "రామన్ ఎఫెక్ట్" అని పేరు పెట్టబడింది. 1930: సర్ సి.వి. రామన్ నోబెల్ బహుమతిని గెలుచుకున్నారు. రామన్ ఎఫెక్ట్ యొక్క ఆవిష్కరణ కాంతి-పదార్థ పరస్పర చర్యలపై మన అవగాహనను విప్లవాత్మకంగా మార్చింది మరియు సైన్స్ యొక్క వివిధ శాఖలపై రూపాంతర ప్రభావాలను మిగిల్చింది. దీని ప్రాముఖ్యతను గుర్తించి, సర్ సి.వి. రామన్‌కు 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించిందని తెలిపారు.(డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ నెల్లూరు) వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ సైన్స్‌లోని ఏ విభాగంలోనైనా నోబెల్ బహుమతిని అందుకున్న మొదటి ఆసియా వ్యక్తిగా భారతీయ శాస్త్రవేత్త అవతరించడంతో, ఇది భారతీయ విజ్ఞాన శాస్త్రానికి ఒక ముఖ్యమైన మైలురాయి. భారతదేశ వైజ్ఞానిక పరాక్రమాన్ని నిరూపించుకోవడంతో పాటు, ఇది భారతదేశాన్ని ప్రపంచ శాస్త్రీయ పటంలో ఉంచింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి. విజయా ఆనందకుమార్ బాబు, ఆచార్య సిహెచ్. విజయ, ఆచార్య టి.వీరారెడ్డి, డాక్టర్ సిహెచ్. వెంకట్రాయలు మరియు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# అంజలి స్కూల్ నందు ఘనంగా సైన్స్ డే వేడుకలు

### సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన స్కూల్ కరస్పాండెంట్ వెంపటి అజయ్ కుమార్



సూర్యాపేట టౌన్,బుధవారం 28 (**వాస్తవ తెలంగాణ** న్యూస్) :దేశం గర్వించదగిన భౌతిక శాస్త్ర శాస్తవేత్త నోబెల్ బహుమతి గ్రహీత సివి రామన్ తన పరిశోధనల ద్వారా రామన్ ఎఫెక్ట్ ను 1928 వ సంవత్సరం పిబ్రవరి 28 వ తేదిన కనుగొన్నారని, ఆ సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారని అంజలి స్కూల్ కరస్పాండెంట్ వెంపటి అజయ్ కుమార్ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 44 వ వార్డులో గల అంజలి స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ ను నిర్వహించారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ను స్కూల్ చైర్మన్ వెంపటి రజనీ అజయ్ కుమార్, డైరెక్టర్ సుభాష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మిలీనియం స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలతో అద్భుతమైన ప్రయోగాలు చేయడం చాలా సంతోషంగా వుందని అన్నారు. సైన్స్ ఫేర్ నందు సైన్స్, సోషల్, మ్యాథ్స్ కు సంబంధించిన ప్రయోగాలు, శాస్త సాంకేతిక రంగాలకు చెందిన ప్రయోగాలను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులు చేసిన ప్రయోగాల వివరాలను ను కరస్పాండెంట్ వెంపటి అజయ్ కుమార్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జెసిబి పనితీరు, న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నిర్మాణం, వాటర్ పంపింగ్, భూకంపాల నివారణ, నీటలో నడిచే పడవల తయారీలను, ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ మొదలైన ప్రయోగాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ డివిఎల్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా లో ఆటో ను డీ కొట్టిన బస్సు



సూర్యాపేట జిల్లా:ఫిబ్రవరి 28 ( **వాస్తవ తెలంగాణ** న్యూస్ ) : సూర్యపేట జిల్లాలో ఈ ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఖమ్మం- సూర్యాపేట 365 జాతీయ రహదారిపై బస్సు,ఆటో ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో ఆటోలోని ముగ్గురు ప్రయాణీకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి సీరియస్ గా ఉంది.మోతె మండల కేంద్రంలో బుధ వారం కేశవపురం %--% మోతె గ్రామ అండర్ పాస్ క్రాస్ చేస్తుండగా ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు ఆటోని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో అక్కడి కక్కడే ముగ్గురు మహిళలు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మధిర డిపో నుండి వస్తున్న ఆర్టీసీ బస్సు మోతే మండల కేంద్రంలో క్రాస్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది.మునగాల మండలం రామసముద్ర గ్రామానికి చెందిన కూలీల ఆటో మోతే నుండి హుస్సేన్ బాద్ గ్రామానికి వెళ్తుండగా ఆటోను అటుగా వస్తున్న బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే ముగ్గురు మహిళలు మృతి చెందారు.ఆటోలో మొత్తం 12 మంది ఉన్నారు.కూలీలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి హుటాహుటిన తరలించారు.గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. వెంటనే సమా చారం అందుకున్న స్థానిక ఎస్సై యాదవేందర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జర్నలిజం లో గోల్డ్ మెడల్ సాధించిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బంటు కృష్ణ



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై చేతుల మీదుగా జర్నలిజంలో పీహెచ్ డి పట్టా, గోల్డ్ మెడల్ అందుకున్న సూర్యాపేట జిల్లా వాసి

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 28 ( **వాస్తవ తెలంగాణ** న్యూస్) :సూర్యాపేటకు చెందిన సీనియర్ ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్ డాక్టర్ బంటు కృష్ణ జర్నలిజం లో గోల్డ్ మెడల్ సాధించారు. బుధవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ 16 వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై చేతుల మీదుగా జర్నలిజం విభాగంలో పిహెచ్ డి పట్టా, గోల్డ్ మెడల్ అందుకున్నారు. 'తెలుగు న్యూస్ చానల్స్ లో ఉదయం ప్రసారమయ్యే రాజకీయ చర్చలు - ఒక అధ్యయనం' అన్న టాపిక్ పై బంటు కృష్ణ పరిశోధన పూర్తి చేశారు. 2016-17 సంవత్సరానికి గాను పి హెచ్. డి జర్నలిజం విభాగంలో యూనివర్సిటీ టాపర్ గా నిలవడంతో కృష్ణను గోల్డ్ మెడల్ వరించింది. తనకు గోల్డ్ మెడల్ రావడానికి సహకరించిన పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ తంగేడ కిషన్ రావు కు, రిజిస్ట్రారు ఆచార్య బట్టు రమేష్ కుమార్ కు, గైడ్ కడియాల సుధీర్ కుమార్ కు విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి, మిత్రులు, బంధువులకు ఈ సందర్భంగా బంటు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. తాను సాధించిన ఈ ఘనతను జన్మనిచ్చిన అమ్మ అయ్యకు, సమీకరించు బోధించు, పోరాడు అన్న భారత రాజ్యాంగ నిర్మాత, స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అంకితమిస్తున్నట్టు చెప్పారు. ప్రతివారు కూడా కుల, మత, వర్గ, వర్ణ రహిత సమాజం కోసం, తోటి మనిషిని మనిషిగా చూసే అంతరాల దొంతరలు లేని మానవత్వపు పరిమళాలు విరాజిల్లే సమానత్వ జీవితం కోసం, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి కృషి చేయాలని, కేవలం విద్య ద్వారానే అన్ని సాధ్యమవుతాయని, చనిపోతే వెంటరాని ఆస్తుల కన్నా బతికినన్నాళ్లు తోడుగా ఉండి సహకారం, మమకారం అందించే ఆత్మీయులు, ఆప్తులను సంపాదించుకోవాలని డాక్టర్ కృష్ణ విజ్ఞప్తి చేశారు. గత 30 సంవత్సరాలుగా వివిధ పత్రికలలో పలు హోదాలలో పని చేస్తూ ఉన్న డాక్టర్ బంటు కృష్ణ కవి, రచయిత, సామాజిక, రాజకీయ, ఆర్థిక విశ్లేషకులు, రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కు అనుబంధం- టీయూడబ్ల్యూజే ఐజేయు) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. జర్నలిజంలో బంగారు పతకం సాధించి అరుదైన ఘనతను సొంతం చేసుకున్న సూర్యాపేట ముద్దుబిడ్డ డాక్టర్ బంటు కృష్ణను తోటి జర్నలిస్టులు, పలువురు అధికారులు, రాజకీయ నాయకులు, టియుడబ్ల్యూజే ఐజేయు నాయకులు, హితులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులు, కవులు, రచయితలు, కార్టూనిస్టులు, యూనివర్సిటీ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, నేరేడుచర్ల మండలం ముకుందాపురం గ్రామస్తులు, క్లాస్ మేట్స్ అభినందనలు, ఆశీస్సులు శుభాకాంక్షలు తో ముంచెత్తారు.

# డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో సిద్దార్థ విద్యార్థుల ప్రతిభ

### 3వ సెమిస్టర్ లో 10కి 10 జీపీఏ సాధించిన బీకాం(సీఏ) స్టూడెంట్ ఎస్ కె.సన



సూర్యాపేట టౌన్, బుధవారం 28 (**వాస్తవ తెలంగాణ** న్యూస్) : మంగళవారం వెలువడిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని జిల్లా కేంద్రంలోని సిద్దార్థ డిగ్రీ కాలేజ్ ఛైర్మన్ మైలారిశెట్టి సైదారావు అన్నారు. బుధవారం ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ 3వ సెమిస్టర్ లో బీకాం(సీఏ) స్టూడెంట్ ఎస్ కె. సన 10కి 10 ఎస్ జీపీఏ సాధించినట్లు తెలిపారు.డిగ్రీ 3వ సెమిస్టర్ బీకాం (సీఏ) స్టూడెంట్స్ టీ.త్రివేణి 9.88 జీపీఏ, ఎస్ కె.కౌసర్ 9.80 జీపీఏ సాధించారని అన్నారు.డిగ్రీ 5వ సెమిస్టర్ లో బీఎస్సీ(బిజడ్ సీ) గ్రూప్ స్టూడెంట్ ఎం.శృతి 9.64 జీపీఏలి సాధించినట్లు తెలిపారు.వీరితోపాటు మరో 20 మంది విద్యార్థులు 9 కి పైగా జిపిఏను సాధించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాణి, అధ్యాపకులు సతీష్, రమేష్, విజయ్ కుమార్, సతీష్,అఖిల్, మధు, నాగిని, జానయ్య, సిబ్బంది తదితరులు

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



కూసుమంచి **వాస్తవ తెలంగాణ**: బుధవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో 19 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# పలు శుభకార్యాలకు హాజరైన కాంగ్రెస్ టీపీసీ సభ్యులు మద్ది శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం **వాస్తవ తెలంగాణ** :ఖమ్మం లో పలు శుభకార్యాలకు హాజరైన టీపీసీసి రాష్ట్ర అధికార ప్రతినిధి డా// మద్ది శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం రూరల్ ఖమ్మం రూరల్ మండలం, మద్దివారిగూడెం గ్రామానికి చెందిన, మద్ది జగదీశ్ రెడ్డి, కృష్ణవేణి దంపతుల కుమార్తె విషాలి రెడ్డి, జయంత రెడ్డి ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి ఖమ్మం సప్తపది ఫంక్షన్ హాల్లో హాజరై, నూతన వధువరులను దీవించిన టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డా// మద్ది శ్రీనివాస్ రెడ్డి .టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు గారి మనవడు చి//అర్జున్ ఈశ్వర్ (కూతురి కుమారుడు) అన్న ప్రసన్న వేడుకలకు ఖమ్మం రూరల్, పెద్ద తండా గ్రామం, చెల్లపల్లి గార్డెన్ లో హాజరై, చిరంజీవిని దీవించిన డా/మద్ది శ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రెసిడెంట్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, జిల్లా యువజన నాయకులు పోటు అభిలాష్ చౌదరీ, మద్ది రాం కిషోర్ రెడ్డి, ఏనుగ మహేష్ , రాజశేఖర్ రెడ్డి, మోర్తాల వీరారెడ్డి, రంగారెడ్డి, ఏనుగు విద్యాసాగర్ రెడ్డి, బానోతు హరినాథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.






# గిరిజన రెసిడెన్షియల్ పాఠశాల భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



కూసుమంచి **వాస్తవ తెలంగాణ** : ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురంలో రూ. 5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న గిరిజన మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనంతరం తిరుమలాయపాలెం మండల కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథక 30 మంది లబ్ధిదారులకు మంత్రివర్యులు చెక్కుల పంపిణీ

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**-ముఖ్య అతిథిగా డా. జి . ప్రకాష్**

ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం నాడు జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని సైన్స్ ఎక్స్పో ని నిర్వచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. జి . ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ చాలా ఉన్నతమైన పాత్రని పోషిస్తుంది అని, టెక్నాలజీ పై విద్యార్థులకు పట్టు ఉండాలని ఆకాంక్షించారు. అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు మాట్లాడుతూ దేశ నిర్మాణం లో సైన్స్ ది చాలా ముఖ్యమైన పాత్ర అని అన్నారు. ఈ సైన్స్ ఫేర్ లో భాగంగా 1వ తరగతి నుండి 9వ తరగతి విధ్యార్థులు అనేక సైన్స్ ప్రాజెక్ట్స్ తయారు చేశారు . ఈ కార్యక్రమంలో లో పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు, ప్రైమరీ కో ఆర్డినేటర్ ప్రసన్న, ప్రీ ప్రైమరీ కో ఆర్డినేటర్ శ్రీ విద్య, డీన్ సంతోష్, సి ఇంఛార్జి రాకేష్ మరియు పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో కణతం నాగయ్య



కూసుమంచి **వాస్తవ తెలంగాణ** : ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జుజ్జలరావుపేట బీసీ గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన నాగయ్య ముందు నుంచి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడి తన గ్రామంతో పాటు మండలంలోని పలు గ్రామములో తిరుగుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం నిరంతరం శ్రమ చేసిన నాయకుడు గ్రామమ-ంలోనూ పలు అభివృద్ధి పనులకు తన వంతు శక్తివంచన లేకుండా నుంచే నాయకుడు కాంగ్రెస్ ఎన్నికల్లో ఎంతో కష్టపడ్డా కార్యకర్తలకు తగిన ప్రతిఫలం ఆశించి మార్కెట్ కమిటీ చైర్మన్ కోసం పోటీ పడుతున్నాడు తనకు బీసీ సామాజిక వర్గంలో గుర్తింపు ఉందని బీసీ కోటాలో తనకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతున్నారు

# క్షత్రియ పాలిటెక్నిక్ కళాశాలలో వీడ్కోలు సంబురాలు



ఆర్మూర్ ఫిబ్రవరి 28, **వాస్తవ తెలంగాణ** న్యూస్ :క్షత్రియ పాలిటెక్నిక్ కళాశాల యొక్క వీడ్కోలు వేడుకలు తిరుమల గార్డెన్స్ నందు మంగళవారం నిర్వహించారు. ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థులు కలిసి చివరి సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ వేడుకను ఉద్దేశిస్తూ కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ డిడిడి మరియు ఈ ఈ ఈ అనే అంశాలు విద్యార్థులు విజయం సాధించుటలో మూలస్తంభాలుగా నిలుస్తాయని వివరించారు. డిడిడి ను వివరిస్తూ డిసిప్లేన్, డెడికేషన్ మరియు డిటర్మినేషన్ గా పేర్కొనడంతో పాటు, ఈఈఈ అనగా ఎక్స్పెక్టేషన్ ఎగ్జిక్యూషన్ మరియు ఎవల్యూషన్ గా పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఉన్నతమైన విద్య మరియు వ్యక్తిత్వం అందించడంలో క్షత్రియ యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. క్షత్రియ కళాశాల ట్రెజరర్ అల్జాపూర్ గంగాధర్ ప్రసంగిస్తూ మనిషి జీవితంలో కౌమారదశ మరియు విద్యార్థి దశ చాలా కీలకమైనవని తెలిపారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే ఉన్నతమైన భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ ఆర్కే పాండే మాట్లాడుతూ సాంకేతిక కోర్సులు విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును అందిస్తాయని తెలపడంతో పాటు "కృష్ణాయ వాసుదేవాయ హరహే పరమాత్మనే" శ్లోకాన్ని వర్ణిస్తూ విద్యార్థులకు నైతిక విలువల యొక్క ప్రాముఖ్యతను వర్ణించారు. కళాశాల కోఆర్డినేటర్ సుజిత్ కుమార్ మాట్లాడుతూ 2012లో ప్రారంభమైన కళాశాల దశాబ్ద కాలం దాటినను ర్యాగింగ్ రహిత ప్రైవేట్ కళాశాలగా ఉత్తర తెలంగాణలో పేరెన్నికదగినదే ఈ క్షత్రియ పాలిటెక్నిక్ కళాశాలని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నరేందర్ ,డైరెక్టర్ పరిక్షిత్, ఉపాధ్యాయ, ఉపాద్యాయేతర బృందం, జూనియర్ మరియు సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# శాశ్వత సొంత భవన నిర్మాణం ఏర్పాటు చేయండి

**-తిరుమలాయపాలెం గురుకుల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి వినతి**

**-సానుకులంగా స్పందించిన మంత్రి పొంగులేటి**



పాలేరు/కూసుమంచి, ఫిబ్రవరి 28: తిరుమలాయపాలెం సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ పప్పుల. వేణుగోపాల్ ఆద్వర్యంలో రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి తిరుమలాయపాలెం సాంఘీక సంక్షేమ పాఠశాల 2018 సంవత్సరం నుండి ఈనాటి వరకు పుట్టకోటలోని బొమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రభుత్వం నెలకు 3,30,000 రూపాయలు అద్దె చెల్లిస్తూ నడుపబడుతున్నదని, పాఠశాలలో 598 మంది విద్యార్థులు విద్యనఅభ్యసిస్తున్నారని, ఈ అద్దె భవనంలో కనీస సౌకర్యలు లేక సంవత్సరాల తరబడి సరియైన తరగతి గదులు,వసతి సౌకర్యం, అలాగే మూత్రశాలలు,వంట చేయుటకు గదులు కూడ సరిగా లేకపోవడం వల్ల మా పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారని, తమరు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గతంలోనే తిరుములాయపాలెం మండల కేంద్రం లో ఈ పాఠశాలకు ఏడు ఎకరాల( 7) స్థలం ప్రభుత్వం కేటాయించినదని, ఆ స్థలంలో తమరు శాశ్వత సొంత భవన నిర్మాణానికి చర్యలు తీసుకొవాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ విషయమై మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందిస్తూ...తొందరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి కొప్పుల అశోక్,పేరెంట్స్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్ము రవి,సభ్యులు నేతకాని రమేష్,దార సురేష్,తైదల వీరాస్వామి,తోకల రజని సుధాకర్, మోతుకూరి స్వప్న,జెల్ల రాణి,పప్పుల విజయ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు



రామన్నపేట - **వాస్తవ తెలంగాణ** న్యూస్ : ప్రపంచ టైలర్స్ డే వేడుకలను బుధవారం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ గా మల్లయ్య పాల్గొని కుట్టు మిషన్ రూపకర్త విలియమ్స్ హేవే జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి టైలర్స్ అసోసియేషన్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. టైలర్ అసోసియేషన్ నాయకులు సీఐ ఎస్ఐలతో పాటు పలువురు ప్రముఖులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పున్న జగన్మోహన్, బడుగు రమేష్, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, కందుల హనుమంతు గాది నరేందర్, పున్న వెంకటేష్, టైలర్ అసోసియేషన్ నాయకులు ఎండి నజీర్, సంగిశెట్టి వేణుగోపాల్, షేక్ షబ్బీర్,పిట్టల శ్రీను, ఎండి ఆతిక్ బాబా, వర్కింగ్ ప్రెసిడెంట్, పిట్టల శ్రీనివాస్, ఏలూరి రవి, చెరుకు సాయికుమార్, ఎండి తప్రెజ్, కిషన్, ఏలూరి కుమార్ తదతరులు పాల్గొన్నారు.

# బాలికకు గర్భం, ఏడుగురి పై కేసు..



ఉదయగిరి **వాస్తవ తెలంగాణ** ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీ లో గల వెంకట్రావు పల్లి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను ఇత్తడి అజయ్ కుమార్ బాల్య వివాహం చేసుకున్నారు ఆ బాలిక గర్భం దాల్చి బిడ్డ పుట్టింది సమాచారం అందుకున్న బాల్య వివాహాల వ్యతిరేక కమిటీ సభ్యులు ఫిర్యాదు మేరకు ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి అజయ్ కుమార్ తో పాటు వివాహానికి సహకరించిన మరో ఏడుగురిపై బాల్య వివాహ చట్టం తో పాటు ఫోక్స్ కేసు నమోదు చేశారు

# పదవి విరమణ చేసిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



చేజర్ల ఫిబ్రవరి 28 (**వాస్తవ తెలంగాణ** ప్రతినిధి)మండలంలోని తూ-ర్పు ఖమ్మంపాడు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే శ్రీనివాసులు స్వచ్ఛంద పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చేజర్ల మండలం మాజీ అధ్యక్షుడు అన్నలూరు శ్రీనివాసులు నాయుడు కలువాయి జడ్పిటిసి సభ్యులు బి అనిల్ కుమార్ రెడ్డి ఎస్ఎస్ సి ఎం ఓ జి సుధీర్ బాబు కలువాయి చేజర్ల మండలం విద్యాశాఖ అధికారులు మరియు వెంకటాచలం ఎంఈఓ పాల్గొన్నారు. అలాగే జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం తరపున పొదలకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సనత్ కుమార్ పాల్గొన్నారు. మండలం లోని ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు టికే పాడు సర్పంచి ఎస్ఎంసి చైర్మన్ పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగినది.

# మేకపాటి గౌతంరెడ్డి అగ్రికల్చరల్ విద్యార్థులకు దుస్తులు పంపిణీ



ఉదయగిరి **వాస్తవ తెలంగాణ** ప్రతినిధి :ఉదయగిరి లోని మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కాలశాలలోచదువు. కుంటున్న విద్యార్థుల కు దివంగత నేత మాజీ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి తల్లి మనీ మంజరి దుస్తులను పంపిణీ చేశారు విద్యార్థులు ఆమె కు కృతజ్ఞతలు తెలియజేశారు ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలనిఆమె ఆకాంక్షించారు

# జాతీయ విజ్ఞాన దినోత్సవం నాడు విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించిన మండల విద్యాశాఖ అధికారి



ఉదయగిరి **వాస్తవ తెలంగాణ** ప్రతినిధి :మండల కంద్రము లోనిఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి ప్రాథమికోన్నత పాఠశాల దాసరపల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి నేటి జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు త-యారుచేసిన సైన్సు కు సంబంధించిన నమూనాలను పరిశీలిస్తూ విజ్ఞానానికి సంబంధించిన నమూనాలను తయారుచేసిన విద్యార్థులను వారికి సహకరించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. తదుపరి మధ్యాహ్న భోజనమును పరిశీలిస్తూ ప్రతిరోజు మెనూ ప్రకారము రుచి సూచికరముగా భోజనము త-యారు చేయవలెనని నిర్వాహకులకు తెలియజేశారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల సైన్స్ ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పాఠశాల ఉపాధ్యాయులు సర్టిఫికెట్లను తయారు చేయించి మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలి చేతుల మీదుగా ప్రతి విద్యార్థికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాబీరా బేగం మేడం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గండిపాలెం లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



ఉదయగిరి **వాస్తవ తెలంగాణ** ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల లోజాతియ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ రియాజ్ హెచ్ఎం వెంకటేశ్వర్లు సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు అనంతరం వాళ్లు మాట్లాడుతూ సైన్స్ విజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రదర్శనలు పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఉపాధి పనుల వద్ద నీడ నీరు ఏర్పాటు చేయాలి



ఉదయగిరి **వాస్తవ తెలంగాణ** ప్రతినిధి :వేసవి కాలంలో ఉపాధి పనుల వద్ద కూలీలకు నీడ నీరు సౌకర్యాలు కల్పించాలని ఉపాధి ఏపీవో శ్రీనివాసులు తెలిపారు బుధవారం స్థానిక శ్రీ శక్తి భవనంలో ఉపాధి సిబ్బందికి క్షేత్ర సహాయకులకు సమావేశం నిర్వహించి తగు సూచనలు సలహాలు అందజేశారు పనులు కొలతల ప్రకారం చేపట్టి ప్రతికూలికి ప్రభుత్వ సూచించిన విధంగా కూలి గిట్టుబాటు అయ్యేలా చూడాలన్నారు పనుల వద్ద అసౌకర్యం కలగకుండా కూలీలకు అవ-సరమైన ఏర్పాట్లు చూడాలన్నారు ఈ కార్యక్రమంలో టి ఏ లు ఈసీలు సి ఓ లు పాల్గొన్నారు

# మార్చి 3న బెంగళూరులో ఆత్మీయ సమావేశం



ఉదయగిరి **వాస్తవ తెలంగాణ** ప్రతినిధి :మార్చి మూడవ తేదీన ఆదివారం బెంగళూరులో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు బెంగళూరువైట్ ఫీల్డ్ ప్రాంతంలో ఉన్న సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి నివాసంలో ఈ ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు

# సైలెంట్ గా నాయకులను కలుస్తున్న కాకర్ల



ఉదయగిరి **వాస్తవ తెలంగాణ** ప్రతినిధి :టిడిపి ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థిగా ఎన్నారై కాకర్ల సురేష్ ను అధిష్టానం ప్రకటించింది ఈ నేపథ్యంలో కాకర్ల సురేష్ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలోని టిడిపి నాయకుల మద్దతు కోసం సైలెంట్ గా హంగు ఆర్భాటాలు లేకుండా శాలువలు తో సత్కరిస్తూ ప్రచారం ప్రారంభించారు 20 24 ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేయాలని తమకు మద్దతు తెలపాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు

# సెనగలు కొనుగోలు కేంద్రం త్వరలో ప్రారంభిస్తాం



ఉదయగిరి **వాస్తవ తెలంగాణ** ప్రతినిధి :ఉదయగిరిలో సెనగలు కొనుగోలు కేంద్రం త్వరలో ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ జిల్లా మేనేజర్ పవన్ కుమార్ తెలిపారు బుధవారం ఉదయగిరి వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలించారు ఆయన మాట్లాడుతూ కలిగిరి ఉదయగిరి లలో రైతుల పండించిన శనగలు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకుంటామన్నారు ప్రభుత్వం సూచించిన గిట్టుబాటు ధరతో రైతుల నుండి కొనుగోలు చేస్తామన్నారు

# ఈ రాష్ట్రంలో దళితులు అభివృద్ధి ఎక్కడ..?

**వైకాపా ప్రభుత్వనికి రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదు**
**టిడిపి దళిత నాయకులు సోమవరపు హజరత్.**

చేజర్ల (**వాస్తవ తెలంగాణ** ప్రతినిధి) :మండల కేంద్రమైన చేజర్ల గ్రామపంచాయతీలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ వైఖరినీచేజర్ల మండల టిడిపి దళిత నాయకులు సోమవరపు హజరత్ ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం దళితులకు మేనమామగా అండగా ఉంటా అని నమ్మపలికి దళితుల ఓట్లతో గద్దెనెక్కినా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆదుకున్నరోతెలపాలని దళితుల హక్కులపై ప్రశ్నించిన వారిపైదాడులు అక్రమ కేసులు బనాయిస్తూ వారి అభివృద్ధిని మరచి వారిని భయభ్రాంతులకు గురి చేశారని ఈ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెబుతామని రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వనికి ఓటమి తప్పదని మాట్లాడారు. అలాగే గత టిడిపి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు దళితుల అభివృద్ధి కోసం 27 సంక్షేమ పథకాలను అభివృద్ధి పథంలో నడిపించి దళితుల అభివృద్ధి కోసం కృషి చేశారనిగతంలో ఎస్సీ కాలనీలకు సి.సి రోడ్ వేయడం వారి



అభివృద్ధి కోసం సబ్సిడీ రుణాలు 100000రూపాయలు యూనిట్ కి 60 వేల రూపాయలు సబ్సిడీ అందించడం ఉచిత విద్యుత్ ఇవ్వడం ఇలాంటి అనేకసంక్షేమ పథకాలను ఇవ్వడం జరిగింది అని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జయరామయ్య, వెంకట కృష్ణయ్య, తిరుపతయ్య, మల్లికార్జున్, బాబు, రామ్ చరణ్, కిరణ్ కుమార్, రామయ్య మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక నమూనా ప్రదర్శనలు

చేజర్ల ఫిబ్రవరి 28 (**వాస్తవ తెలంగాణ** ప్రతినిధి) మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఎన్వి కండ్రిక నందు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో బుధవారం వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేయడమైనది. ఈ ప్రదర్శనలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా ప్రాథమిక తరగతుల సైన్స్ టీచర్ మాధవి ప్రోత్సహంతో విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టు నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనను విద్యార్థులు గ్రామస్థులు సమీప పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తిలకించారు. ప్రత్యేకంగా పర్యావరణమునకు సంబంధించిన విజ్ఞానాన్ని తెలియజేసే గ్లోబల్ వార్మింగ్ వాయుకాలుష్యానికి సంబంధించిన ప్రాజెక్టులు సమతుల ఆహారం వివిధ రకాల జంతు సమాచారం మరియు మానవ నిర్మాణం మొదలైన ప్రాజెక్టుల గురించి విద్యార్థులు ఆంగ్లంలో వివరిస్తుంటే విద్యార్థులు ఆసక్తిగా వింటూ తిలకించారు. ఇటువంటి ప్రదర్శనను ఏర్పాటు చేసి విద్యార్థులలో విజ్ఞానం పెంపుదలకు కృషి చేసిన



ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లును ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# మెట్ట ప్రాంతం సస్యశ్యామలంకు సోమశిల జలాలు

**ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి**
**హైలెవల్ కెనాల్ పూర్తికి ముఖ్యమంత్రి హామీ.**
**చిలకపాడు, ఏపిలగుంటలలో విజయీభవయాత్ర నిర్వహించిన ఎమ్మెల్యే.**



**సంక్షేమాభివృద్ధికి రూ.11.86 కోట్లు అందచేసిన సీయం**

మర్రిపాడు(**వాస్తవ తెలంగాణ** బ్యూరో ఇంచార్జ్) :సోమశిల జలాలను హైలెవల్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మర్రిపాడు మండల ప్రజానీకానికి తాగు, సాగునీరు అందించి ప్రాంతాలను సస్యశ్యామలం చేయడం ముఖ్యమంత్ర వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పమని, అది త్వరలో సాకారం కానుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం మర్రిపాడు మండలం ఏపిలగుంట, చిలకపాడు గ్రామాలలో విజయీభవయాత్రను నిర్వహించారు. గ్రామానికి వచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ సోమశిల జలాలను నియోజకవర్గంలోని అనంతసాగరం, మర్రిపాడు మండలాలతో పాటు ఉదయగిరి నియోజకవర్గంలోని ఉదయగిరి, దుత్తలూరు, కలిగిరి తదితర ప్రాంతాలను కోనసీమను తలపించేలా బృహత్తర పథకాన్ని నాటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సంకల్పించారన్నారు. తన తండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి మెట్ట ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ద్వారా సాకారం కానుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రతి గ్రామాన్ని అభివృద్ధిపథంలో నడిపారన్నారు. చిలకపాడు, ఏపిలగుంట గ్రామాలలో సంక్షేమాభివృద్ధి రూ.11.86 కోట్లు సంక్షేమాభివృద్ధి కోసం నిధులు విడుదల చేసినట్లు వివరించారు. ఇందులో నేరుగా లబ్దిదారుని ఖాతాకు రూ.9.21 కోట్లు, నాన్ డిబిటి ద్వారా గ్రామాల అభివృద్ధికిరూ.2.65 కోట్లు అందచేశారని, అంతేకాక గడప గడపకు మన ప్రభుత్వం నిధుల ద్వారా సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లనిర్మాణాలను చేపట్టారని వివరించారు. గత ఐదు సంవత్సరాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి గ్రామానికి అందచేసిన సంక్షేమాన్ని తెలియచేస్తున్నామని, అదే విధంగా రానున్న ఐదేళ్ల కాలంలో మీ గ్రామంలో అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించేందుకు ఇప్పటికే ప్రణాళికలను సిద్దం చేసి గ్రామ నడిబొడ్డులోనే ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగిందని, వాటన్నింటిని తప్పకుండా పూర్తి చేస్తామని అన్నారు. కులమతాలకు అతీతంగా అర్హత ఉంటే మన ప్రభుత్వం నుంచి సంక్షేమం అందుతుందని, అదే ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వంలో వారీ నాయకుడికి విధేయులుగా ఉండాలని, సంక్షేమ ప్రభుత్వానికే మద్దతు తెలపాలని, లేదంటే మళ్లీ మీ హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రజా సంక్షేమ పాలనకు, పార్టీ పాలనకు ప్రజలే వ్యత్యాసాన్ని గమనించాలని, ప్రతి గడపకు సంక్షేమం చేరాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలందరూ మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. అంతకు ముందుగా ఏపిలగుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీరోడ్లు, సైడ్ కాలువ నిర్మాణాలను ప్రారంభించారు. అనంతరం చిలకపాడు గ్రామంలో బల్ మిల్క్ సెంటర్ నిర్మాణం పూర్తి కావడంతో దానిని ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మించనున్న సీసీరోడ్ల నిర్మాణాలతో పాటు వాటర్ ప్లాంట్ కు శంఖుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు.

# కొండాయపాలెం లో విజయసంకల్ప యాత్ర

ఉదయగిరి ఫిబ్రవరి 28 **వాస్తవ తెలంగాణ** ప్రతినిధి :మండలపరిధిలోని కొండాయపాలెం పంచాయితీ లో బుధవారం నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాకగోపాల్ రెడ్డి విజయసంకల్ప యాత్ర చేశారు. పంచాయతీ లోని ప్రతీ గ్రామానికి తిరిగి ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించారు. మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్య మంత్రి గా చేసుకోవాలని కోరారు. ఇలాంటి సంక్షేమ పథకాలు అమలుచేసే ముఖ్యమంత్రి దేశంలో లేరని సచివాలయం ద్వారా గ్రామాల చెంతకు పరిపాలన తెచ్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డి దే అన్నారు. విజయసంకల్ప యాత్రలో ప్రజలు ఎవరూ పాల్గొనక పోవటం తో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ గానుగ పెంట సి ఎం ఓబులరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి అక్కుల రెడ్డి వెంగల్ రెడ్డి అక్కి భాస్కర్ రెడ్డి ఉదయగిరి ఉపసర్పంచ్ ముర్తుజా, హుస్సేన్ గడియాల్సి ఎస్థాని ఓబుల్ రెడ్డి, గొల్లపల్లి తిరుపతి



తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ నిత్యం ట్రాఫిక్ సమస్య

ఉదయగిరి ఫిబ్రవరి 28 **వాస్తవ తెలంగాణ** ప్రతినిధి :నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి లో ప్రతీ నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది కలుగుతూనే ఉంది. ఒక రోజులో కనీసం మూడు లేదా నాలుగు సార్లు ట్రాఫిక్ స్థంభిస్తుంది. కారణం ఏమిటంటే దుకాణాలు ముందుకు చొచ్చుకొని రావటం, ఇష్టా రాజ్యంగా వాహనాలు పార్క్ చేయటం వల్లనే సమస్య వస్తుందని స్థానికులు అంటున్నారు. ట్రాఫిక్ స్థంభిస్తే వేరే రూట్ లో వెళ్లే అవకాశం ఉదయగిరి లో లేదు. ఒకే రోడ్డులో రాకపోకలు సాగించాలి. అత్యవసర పరిస్థితిలో అంబులెన్సు లు కూడా ట్రాఫిక్ లో చిక్కుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అధికారులు చొరవ చూపి కొన్ని చోట్ల పార్కింగ్ లేకుండా చేసి దుకాణాలు రోడ్డు పై అడ్డుగా లేకుండా చేస్తే పరిష్కారం లభిస్తుందని స్థానికులు కోరుతున్నారు.



# రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షం

**- వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు**
**- జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి**
**- జిల్లాలో ఐదో ఏడాది 3వ విడత రైతు భరోసా - పీఎం కిసాన్, సున్నా వడ్డీ నిధులు విడుదల**
**- 2,20,749 మంది రైతన్నలకు రూ. 45.28 కోట్లను జమ చేసిన ముఖ్యమంత్రి**
**- 17631 మంది రైతన్నలకు పంట రుణాల సున్నావడ్డీ నగదు రూ. 3.88 కోట్లను జమ చేసిన ముఖ్యమంత్రి.**

నెల్లూరు, ఫిబ్రవరి 28 : (**వాస్తవ తెలంగాణ** బ్యూరో ఇంచార్జ్) :రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మి, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం వైయస్సార్ రైతు భరోసా – పీఎం కిసాన్ ఐదో ఏడాది మూడో విడత నిధులను, సున్నా వడ్డీ పంట రుణాల నిధులను తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేయగా, ఈ కార్యక్రమానికి వర్చువల్ గా నెల్లూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు. జిల్లాలో 5వ ఏడాది 3వ విడత 2,20,749 మంది రైతన్నలకు రూ. 45.28 కోట్లను, రూ. లక్ష లోపు పంట రుణాలు పొంది సకాలంలో చెల్లించిన 17631 మంది రైతన్నలకు సున్నావడ్డీ నగదు రూ. 3.88 కోట్లను అన్నదాతల బ్యాంకు ఖాతాలకు ముఖ్యమంత్రి జమ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు అతి కీలకమైన పథకం రైతు భరోసా అని, వ్యవసాయ ఖర్చులకు పెట్టుబడి సాయంగా రైతులకు ఉపయోగపడేలా ప్రభుత్వం రైతు భరోసా– పిఎం కిసాన్ నగదు అందజేస్తుందన్నారు. విత్తనం నాటడం నుంచి ధాన్యం అమ్ముకునే వరకు ప్రతి అడుగులోనూ అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని దండగ అని చెబితే, ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పండగలా వ్యవసాయాన్ని మార్చి చూపించారని చెప్పారు. రైతులకు గ్రామస్థాయిలోనే అన్ని సేవలు అందిస్తూ, సాంకేతికంగా వారికి తోడ్పాటునందించేలా రైతు భరోసా కేంద్రాలను నెలకొల్పిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. వైయస్సార్ జలకళ పథకం ద్వారా ఉచితంగా బోర్లు, మోటారు కనెక్షన్లు అందిస్తున్నట్లు చెప్పారు. ఉచిత పంటల బీమా ద్వారా రైతులు చెల్లించాల్సిన ప్రీమియాన్ని కూడా ప్రభుత్వమే చెల్లించి రైతుకు అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. అలాగే ఏ సీజన్లో జరిగిన నష్టాన్ని ఆ సీజన్ ముగిసేలోగా రైతుల ఖాతాలకు జమ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.




అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి – కలెక్టర్ హరి నారాయణన్

వ్యవసాయ సీజన్ కు ముందుగానే రైతులకు పెట్టుబడి సాయంగా ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా నేరుగా వారి ఖాతాలకు ప్రభుత్వం నగదును జమ చేస్తుందని, వ్యవసాయానికి మేలు జరిగేలా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసా పథకాన్ని అందజేస్తున్నామని, ఏదైనా సమస్యతో నిధులు జమ కాని వారు వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. అనంతరం జిల్లాలో రైతులకు సంబంధించిన రైతు భరోసా, సున్నా వడ్డీ నిధుల విడుదల నమూనా చెక్కులను రైతులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, వ్యవసాయ శాఖ అధికారులు నర్సోజి రావు, ఎం శేషగిరి, శ్రీనివాసరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. రైతుల అభిప్రాయాలు 1).రైతుకు ఇంత పెద్దఎత్తున ఎవరూ సాయం చేయలేదు - గునపాటి మధుసూదన్ రెడ్డి, ఆలూరుపాడు, కొడవలూరు మండలం మా గ్రామంలో నేను 4 ఎకరాల భూమిలో వ్యవసాయం చేస్తున్నాము. నాకు క్రమం తప్పకుండా రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి, రైతు గతంలో లాగా ఎవరి చుట్టూ తిరగకుండా నేరుగా సేవలు అందుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా చాలామంది ముఖ్యమంత్రులను చూసాము కానీ జగన్ లాంటి ముఖ్యమంత్రిని ఇంతవరకు చూడలేదు. రైతులకు జగన్ లాగా ఎవరూ చెయ్యలేదు.. చెయ్యలేరు కూడా. 2). చెప్పినవన్నీ చేస్తున్నాడు - యాదగిరి పుల్లయ్య, నల్లగొండ గ్రామం, ఉదయగిరి - ముఖ్యమంత్రులు ఏదో చెప్తారు కానీ.. పూర్తిగా చేయలేరు. కానీ ఒక్క జగన్ మాత్రమే చెప్పిన ప్రతి ఒక్క మాట తప్పకుండా చేస్తున్నాడు. ముసలోళ్లకు, పిల్లలకు, ఆడోళ్లకు, నాలాంటి పేద రైతులకు అన్నీ చేస్తున్నాడు. నాలాంటి పేద రైతుకు రైతు భరోసా ఎంతో ఉపయోగపడుతుంది. మా గ్రామంలోని రైతు భరోసా కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. అన్ని విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. ధాన్యం ఉత్పత్తి కూడా ఎక్కువగా వచ్చి ఈ ఏడాది మంచి ధర పొందాను. రైతుల గురించి ఇంతలా ఏ ముఖ్యమంత్రి ఆలోచన చేయలేదు.

# రాబోయేది టిడిపి ప్రభుత్వమే

**సమస్యల పరిష్కరానికి కృషి చేస్తా**
**మాజీ మంత్రి పొంగూరు నారాయణ.**

నెల్లూరు(**వాస్తవ తెలంగాణ** బ్యూరో ఇంచార్జ్) :రాష్ట్రంలో రాబోయేది




తెలుగుదేశం ప్రభుత్వమేనని అందులో భాగంగా ఉమ్మడి నల్లోరు జిల్లాలో పది అసంబ్లీ స్థానాలు రెండు పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకుంటామని మాజీ మంత్రి నెల్లూరు పట్టణ శాసనసభ అబ్యర్ధి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని రోటరీ క్లబ్ శ్రీ ఏనుగు సుందర రామిరెడ్డి ఆడిటోరియం లో టైలరింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నగర కమిటీ ఆధ్వర్యంలో టైలరింగ్ డే సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేసానికి నగరంలోని టైలర్లు అందరూ అధ్యతిక సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశానికి రాష్ట్ర టైలర్ల అసోసియేషన్ సహాయ కార్యదర్శి సయ్యద్ మదార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగాహజరైన టైలర్లను ఉద్దేశించి నారాయణ మాట్లాడుతూ కాబోయేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని టైలర్ల సమస్యల కృషికి తాను వారు కోరుకున్న కోరికల మేరకు అన్ని విధాలా తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు టైలర్లు కమ్యూనిటీ హాలు కోరుతున్నారని అది పాలసీ మేటర్ అని తనకు చంద్రబాబు నాయుడు తో ఉన్న చొరవతో అసెంబ్లీ ప్రవేశ పెట్టి 100అంకణాలు స్థలం తోటి భవనాల నిర్మానికి కృషిచేస్తామన్నారు. 45సంవత్సరాలు వయసు మీరిన టైలర్ల అందరికి పింఛన్ సౌకర్యంతో పాటు ఇల్లు లేని నిరుపేదలందరికి ఇల్లు కట్టిస్తామన్నారు జిల్లా టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ టైలర్ వృత్తి ప్రస్తుత పరిస్థితుల్లో కనుమరుగు అవుతుందని ఆయన ఆవేదన వ్యక్త పరిచారు టైలర్ల సమస్య పరిష్కరం కావాలంటే వారి అసోసియేషన్ పతిష్టపరుచుకోవాలన్నారు టైలర్ల జీవితాలు బాగుపడాలంటే రాబోయే మా ప్రభుత్వం లో శిక్షణ



ఇచ్చి వారిని అభివృద్ధి చేసేందుకు తప్పక కృషి చేస్తామన్నారు. నెల్లూరు పట్టణ నాయకుడు కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి నారాయన నెల్లూరు పట్టణములో 750కోట్లతో రోడ్ల నిర్మాణం 5.400కోట్లతో అభివృద్ధి పనులు చేశారన్నారు రాబోయేది తెలుగుదేశం ప్రబుత్వమేనని ఆ ప్రభుత్వంలో నారాయణ ఉప ముఖ్యమంత్రిగా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు ఆయన నేతృత్వంలో టైలర్ల సమస్యల పరిష్కరానికి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తప్పక పరిశీలిస్తారన్నారు మరో రూరల్ నేత కోటం రెడీ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటినుంచో టైలర్లు తన సొంత సమస్యలమీద పోరాడుతున్నారని నెల్లూరు రూరల్ నుంచి తన సోదరుడు కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి ఎమ్మెల్యే గా ఎన్నిక కాబోతున్నారని ఆయన తరుపునుంచి టైలర్ల కు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రములో టైలర్ల అసోసియేషన్ నాయకులు పట్టణంలోని ఎక్కువ సంఖ్యలో టైలర్లు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా టైలర్స్ డే నిర్వహించిన పట్టణ ట్రైలర్స్.

నెల్లూరు(**వాస్తవ తెలంగాణ** ప్రతినిధి) :ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ఓల్గా టైలర్స్ నిర్వాహకులు మాహబుబ్ భాష ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరైన పట్టణ ప్రముఖులు హాజరై టైలర్లతో వారి అనుభవాన్ని తెలియపరిచారు... మొదట ఆత్మకూరు పట్టణ టైలర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని సత్రం సెంటర్ నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి టైలర్స్ ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా పాతకాలం నాటి టైలర్స్ విధివిధానాలు ప్రస్తుతం మోడ్రన్ ప్రపంచంలో ఉన్న టైలరింగ్ విధానాలు గురించి వక్తలు వివరించారు.. మారుతున్న కాలాలకు అనుగుణంగా మనుషుల జీవన విధానానికి అనుగుణంగా టైలరింగ్ వృత్తి ఆధారపడి జీవిస్తున్నారని గతంలో ట్రైలర్ వద్ద చొక్కా ప్యాంటు కొట్టించాలంటే రోజుల కొద్ది నిలబడవలసిన పరిస్థితి ఉండేదని వారి కుట్టిన దుస్తులకు నాణ్యత ఉండేదని ప్రస్తుత మోడ్రన్ డ్రెస్సెస్ మోజులో నాణ్యత లేని దుస్తులు ధరించి ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని పాత రోజులలో మంచి దుస్తులను దర్జీలు కుట్టి



ఇవ్వడంతో ప్రజలు వాటిని ధరించే వారిని మోడ్రన్ డ్రెస్సుల నేపథ్యంలో ట్రైలర్స్ బతుకు భారంగా మారిందని వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న టైలర్స్ కు మనమే అండగా ఉండేలా దోహదపడాలంటూ వక్తలు తెలియపరిచారు... ఈ కార్యక్రమంలో టైలర్స్ ఆత్మీయులు ఆత్మకూరు పట్టణ ప్రముఖులు కుడుముల. సుధాకర్ రెడ్డి ఇందూరు వెంకటరమణారెడ్డి, లక్కు ప్రసాద్, డేవిడ్ రాజు టైలర్స్ అసోసియేషన్ ఓల్గా టైలర్ మహబూబ్ బాషా, మార్క్ ట్రైలర్ గౌస్ మొహిద్దిన్, రహీం, బాబు టైలర్ యస్ దాని భాష, గౌరీ సుల్తాన్ .తదితరులు హాజరయ్యారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028